నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శుక్రవారం 23 ఫిబ్రవరి 2024 : పేజీలు 12

# పకడ్బందీగా పది పరీక్షలు : కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



**అన్నమయ్య మేజర్ న్యూస్:** పదవ తరగతి ప్రశ్నా పత్రాల లీకేజీని అరికట్టడం కోసం పటిష్టమైన క్యూఆర్ సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వం వివిధ చర్యల ద్వారా అత్యంత పటిష్టవంతంగా నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ప్రశ్నాపత్రాల సీల్డ్ కవర్లను తెరిచేటప్పుడు సీసీ టీవీ కెమెరాల ద్వారా పర్యవేక్షించడం, పరీక్ష కేంద్రాలలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం, ఫ్లయింగ్ స్క్వాడ్లు, వంటి అనేక చర్యల ద్వారా పరీక్షలను పటిష్టవంతంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలకు ముద్రించే ప్రశ్నాపత్రాలలో క్యూఆర్ కోడ్ ముద్రించబడుతుందని, రాష్ట్రంలో పరీక్ష రాయబోయే ప్రతి విద్యార్థికి ఇవ్వబోయే ప్రశ్నాపత్రంలో క్యూఆర్ కోడ్ వేరువేరుగా ఉంటుందని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగి, ప్రశ్నాపత్రం లీకేజీ అయితే ఆ ప్రశ్న పత్రం ఏ విద్యార్థి దగ్గర నుంచి లీక్ అయిందో క్యూఆర్ కోడ్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు ఎవరూ ప్రశ్నాపత్రం లీకేజీకి పాల్పడవద్దని సూచించారు.

## సీమబిడ్డ అంటూనే

# సీమప్రజలకు ద్రోహం చేసిన సీఎం!



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** రాయలసీమ జిల్లాలలోని 52 అసెంబ్లీస్థానాలకు గాను 49 స్థానాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కట్టబెట్టి వైయస్.జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తే గడచిన ఐదేళ్ళుగా అదే రాయలసీమకు సంబంధించిన నీటిసమస్య గురించి ఒక్క మాటైనా మాట్లాడారా? మన సీమలో 102 ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ ముందస్తుగా ఎందుకు మూసివేయవలసి వచ్చింది? డ్రిప్ఇరిగేషన్ ఎందుకు ఎత్తేసావంటే ఎప్పుడైనా సమాధా నం చెప్పారా? అట్టహా సంగా ఆరంభించిన కడప ఉక్కుపరిశ్రమ ఏమైంది?కర్నూలు మెగాసీడ్ పార్క్ ఎందుకు వెళ్ళిపోయిందో చెప్పగలవా? పదివేలమందికి ఉపాధినిచ్చే తిరుపతి అమరరాజా ఫ్యాక్టరీని ఎందుకు గెంటేసావో చెప్పగలవా? అనంతపురం జాకీ కంపెనీ ఎందుకు వెళ్ళిపోయిందో ప్రజలకు సమాధానం చెప్పగలవా? హంద్రీ-నీవా, గాలేరు-నగరి ఎందుకు గాలికొదిలేసారు? పట్టు రైతు లకు రావలసిన 4 కోట్ల రూపాయిల బకాయిలకు సంబంధించిన బటన్ ఎప్పుడు నొక్కుతావ్? ఇంతవరకూ నీవునొక్కిన బటన్లకు సంబంధించిన డబ్బులు ఎన్ని పడ్డాయ్? అన్నింటికీ మించిసీమలో పెడతానన్న కర్నూలు న్యాయ రాజధాని అడ్రస్ఎక్కడ? మాటకు ముందు పులివెందుల పులి, సీమసింహంఅని డప్పు కొట్టుకునే మీరు సీమకు నీళ్ళెందుకు యివ్వలేక పోతున్నారు? సీమలో రోడ్లపరిస్థితి యింత అధ్వాన్నంగా తయార వడానికి మీ వైసిపి ప్రభుత్వ నిర్వహణా లోపం కాదా? సీమబిడ్డగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా సీమలోని ప్రధాన సమస్యల పట్ల కనీస స్పందన కూడా లేకుండా అది, కారమదంతో కొనసా గిస్తున్న మీ నిరంకుశ పాలనకు చరమ గీతం పాడడానికి సీమప్రజలు కూడా సిద్ధం! అని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ బిసి సెల్ రాష్ట్రకార్యదర్శి సుంకర వేణుగోపాల్, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.సుబ్బరాజు, కడప పార్లమెంటరీ తెలుగు వాణిజ్యవిభాగపు ఉపాధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, తెలుగుయువత నాయకులు సి.జె.సమర, ఆర్.మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రెస్టులు

# ప్రజాస్వామ్య విరుద్ధం...

### -కాంగ్రెస్ పార్టీ నాయకులు పా లాజీ వెంకట్ స్వామి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అగ్ర నేతల పై ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని, మా నాయకులను విచక్షణారహితంగా లాఠీల ఝులిపించడం ,కొట్టించడం, అక్రమ అరెస్టులను చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్య, అని జమ్మలమడుగు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుపాలాజి చిన్న వెంకటస్వామ , మర్రి ప్రకాశం, అవిశశ్రీనివాసులు, ఆల్ ఫ్రెండ్స్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంధం సునీల్, అభివర్ణించారు. గురువారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ దగా డిఎస్సి వద్దు మెగా డీఎస్సీ ముద్దు అని చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా పిసిసి ప్రెసిడెంట్ డబ్ల్యూ సి మెంబర్ గిడుగు రుద్రరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ ,మస్తాన్ వల్లి మరియు రాష్ట్ర నాయకులు విజయవాడ ఆంధ్ర రత్న భవన్ నుంచి సెక్రటేరియట్‌కు వెళ్తున్న సందర్భంలో పోలీసులు అడ్డుకొని, విచక్షణారహితంగా లాఠీలతో కొట్టడం, అరెస్టుచేయడం లాంటి సంఘటనలను నిరసిస్తూ కడప జిల్లా జమ్మలమడుగు పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి ఆయనకు నివాళులర్పించడం అక్కడ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టడం జరిగింది అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ప్రజా సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పా లాజీ చిన్న వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ అధినేతలు రాష్ట్రంలోనే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని అనేక పోరాటాలు ఉద్యమాలు చేయడం జరిగింది. ఇప్పుడు ప్రభుత్వం

మిగతా 2లో

# ప్రభుత్వ ఆశయాలను నీరు కారుస్తున్న రెవెన్యూ యంత్రం

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ఇంటింటికి రేషన్ బియ్యం అనే పథకాన్ని ప్రవేశపెట్టి ప్రజలను ఇబ్బంది కలిగించకూడదు అని ఆలోచన చేస్తుంటే చిట్వేలి రెవెన్యూ యంత్రాంగం అందుకు పూర్తి విరుద్ధంగా ప్రవర్తిస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. దాదాపు 6 నెలల నుంచి ఎం.డి.యు వాహనాలు పనిచేయక ఇబ్బంది పడుతున్న మాట వాస్తవం అనుంపల్లి ,రాజు గుంట, చర్లపల్లి, మైలపల్లి ,దేవచుపల్లి, మాలే మార్పురంఇలా అనేక గ్రామాలలో ప్రజలు రేషన్ షాపులు దగ్గరికి వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోవలసిన పరిస్థితి అక్కడ కూడా వెళ్లిన ప్రజలకి దాదాపు నాలుగు గంటల నుంచి 5 గంటల వరకు పడుతుందని ఎండియూ వాహనదారులు క్రమ పద్ధతిలో క్లస్టర్ వైజ్ ఇవ్వవలసిన సమాచారం ఇవ్వకుండా రేషన్ షాపులు దగ్గర బియ్యం ఇవ్వడం ద్వారా ప్రజల బాధలు వర్ణాతీతంగా ఉన్నాయి. ఎండియు వాహనదారుల పనితీరుపై కూడా తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. చిట్వేలి మండలంలో ఎక్కువ భాగం ఎం .డి .యు వాహనదారులు ఇంటింటికి వెళ్లడం లేదని కేవలం గ్రామాలలో కూడా ఏదో ఒక ప్రాంతంలో వాహనాన్ని నిలిపి ఆ చుట్టుపక్కల ప్రాంతాల వారిని పిలిచి బియ్యం ఇస్తున్నారని ఇది ప్రభుత్వ ఆశయానికి పూర్తిగా విరుద్ధమని దీనిపైన మండల ఉన్నత అధికారులు మరియు జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించి తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు న్యాయం చేయాలని ముక్త కంఠంతో ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కొన్ని రేషన్ షాపుల్లో అయితే ఎండియు వాహనదారులు ప్రమేయం లేకుండా ప్రత్యక్షంగా రేషన్ షాపు డీలర్లు కేవలం ఒకేరోజు



మిగతా 2లో

# ఎన్నోయేళ్ల నాటి కోనేరుకు మహర్దశ

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండల కేంద్రం నడిబొడ్డున దశాబ్దాల క్రితం టిఎన్ జమీందారుల హయాంలో శ్రీరామాలయం కు అనుబంధంగా కోనేరును నిర్మించారు. కోనేరు లో రెండు దశాబ్దాల క్రితం వరకు కార్తీక పౌర్ణమి రోజున వందలాదిమంది మహిళల దీపోత్సవం, దసరా తోపాటు ఏ పండుగ కార్యక్రమానికైనా స్వామి వారిని కోనేరులో తెప్పోత్సవం వైభవంగా జరిగేది. కాలక్రమమైన టిఎన్ కుటుంబం పట్టణాలకు వెళ్లడం కోనేరు బాగోగులు పట్టించుకునే నాథుడు కరువై అటవీ ప్రాంతాన్ని తలపిస్తోంది.

మిగతా 2లో



## మిల్లు కార్మికుల బకాయి చెల్లించి వేలం వేయండి



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్** :మదనపల్లి స్పిన్నింగ్ మిల్లులో పనిచేసిన కార్మికులకు రావాల్సిన రూ.9 కోట్ల బకాయి చెల్లించి, యాజమాన్యం మిల్లులోని పరికరాలు వేలం వేసుకోవాలి.. బకాయి చెల్లించకుండా వేలం వేస్తే అడ్డుకుంటామని మదనపల్లి స్పిన్నింగ్ మిల్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జేవి నరసింహమూర్తి, జాయింట్ సెక్రటరీ బి.రెడ్డప్పరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం వారు మదనపల్లి ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడుతూ.. బిల్లులో పనిచేసిన 315 పర్మినెంట్ కార్మికులకు కర్ణాటక కోర్టు ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ యాక్ట్ 1947 యాక్ట్ పై ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాజివిటీ, జీతాల బకాయి, పిఎఫ్ రూ.9 కోట్లను వెంటనే చెల్లించి మిల్లులోని యంత్రాలు, ఇతర పరికరాలను యాక్షన్ ద్వారా అమ్ముకోవాలన్నారు. బకాయిలు చెల్లించ కుండా యాక్షన్ వేసి యాజమాన్యం కార్మికులను మోసం చేయాలని చూస్తే అడ్డు కుంటామని వారు హెచ్చరించారు.

## ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 177వ వర్ధంతి



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:**గాంధీ, నెహ్రూలకు పూర్వమే భారతదేశ స్వాతంత్ర సముపార్జన కోసం,భరతమాత దాస్య శృంఖలాలను ఛేదించేందుకు, రవిఅస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని మట్టికరిపించేందుకు, తన ప్రాణాన్ని తృణప్రాయంగా వదిలి, తన జీవితాన్ని దేశమాతకు అంకితం చేసిన త్యాగధనుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, భారతదేశ స్వాతంత్ర సంగ్రామ చరిత్రలో చిరస్మరణీయమైన స్థానం పొందారని, 19వ శతాబ్దంలో ఆయన చేసిన పోరాటాల ఫలితంగానే మొదటి స్వాతంత్ర సంగ్రామమైన 1857 సిపాయిల తిరుగుబాటుకు ఊపిరిలూదిందని, రెడ్డిజాతి ముద్దుబిడ్డగా, గర్వించదగ్గ నరసింహారెడ్డి, రెడ్ల పౌరుషానికి ప్రతీకగా నిలిచారని, రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ నాయకులు పేర్కొన్నారు. తొలి స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 177వ వర్ధంతిని పురస్కరించుకొని పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ నాయకులు ఉయ్యాలవాడ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మశాంతికై రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కాంశ్య విగ్రహాన్ని త్వరలో ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఆలాగే పులివెందుల పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ పులివెందుల నియోజకవర్గ నాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, చప్పిడి కృష్ణారెడ్డి, ముత్తుకూరు ప్రదీప్ రెడ్డి , కౌన్సిలర్లు లక్ష్మీ ప్రసన్న, లక్ష్మి భార్గవి, ఆర్‌సిడిఎస్ కార్యవర్గ సభ్యులు కామసముద్రం చంద్రఓబులరెడ్డి, సిద్ధారెడ్డి, ఓబులరెడ్డి, శివశంకరరెడ్డి, బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై దాడి వైసిపి పైసాచిక ఆనందం : పంతగాని

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణం లో తెలుగు దేశం పార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ ఆయన స్వగృహంలో మీడియాతో మాట్లాడుతూ, మీడియా ప్రతినిధులపై వైసీపీ నాయకులు దాడులు నిర్వహించి పైశాచిక ఆనందం పొందుతున్నారని, పంతగాని నరసింహ ప్రసాద్ మండిపడ్డారు. ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా ప్రతినిధులపై వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దాడులు నిర్వహించడం మొదలు పెట్టారని ఇప్పుడు తీవ్రస్థాయిలో జరుగుతుందని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ఓటమి తప్పదని భావనలో ఉన్న జగన్ రెడ్డి మీడియా ప్రతినిధులపై దాడులు నిర్వహించడం అతని రాక్షసత్వానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికే ప్రజలలో చులకన భావం అయిపోయిన వైసిపి ఇక కేవలం దౌర్జన్యాలు డబ్బు సంచులపై మాత్రమే ఆధారపడి ఎన్నికలకు 'సిద్ధం' అవుతుందని దాన్ని తిప్పి కొట్టడానికి సంసిద్ధంగా ఉన్నాము అని, ఆయనకు ఒక మీడియా, పేపరు, విలేకరులు ఉన్నారని, వారిని దృష్టిలో పెట్టుకొని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్ నాయుడు, కస్తూరి దినేష్ నాయుడు, దళిత నాయకులు కూని చంద్రయ్య, బీసీ నాయకులు అమర్ ,హరి తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు 27 కోట్ల రూపాయలు క్రాప్ లోన్లు ఇచ్చాం



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:**భారతీయ స్టేట్ బ్యాంక్ తరపున ఖరీఫ్ రబీ సీజన్లో 383 మంది రైతులకు క్రాప్ లోన్లు ఇచ్చామని లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ వాణిజ్య శాఖ చీఫ్ మేనేజర్ చంద్రశేఖర్ తెలిపారు. గురువారం తమ బ్రాంచ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాపురం రోడ్డుకు ఉన్న బ్యాంకును రాయచోటి మిస్పా చర్చి వద్ద నూతనంగా నిర్మించిన బ్యాంకులోకి మార్పు చేస్తున్నామని ఖాతాదారులు 26వ తేదీ నుండి సోమవారం నూతన భవనంలో సేవలు కొనసాగుతాయని అందరూ ఈ విషయాన్ని గమనించి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పాడి పశువులు, గొర్రెలు పెంపకం చేసుకునే వారికి ఇప్పటికీ ఒక కోటి రూపాయలు రుణాలు ఇచ్చామని ఇంకా ఎవరైనా రైతులు ముందుకు వచ్చి పాడి పశువులు గొర్రెలకు బ్యాంకు రుణాలు అందిస్తోందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆశయాలను నీరు కారుస్తున్న రెవెన్యూ యంత్రం

**(మొదటి పేజీ తరువాయి)** బియ్యం ఇస్తూ గంటలు తరబడి అక్కడ ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్నారు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. వీఆర్వోలు గ్రామాలలోని సచివాలయాలలో విధులు నిర్వహించవలసిన బాధ్యత వారి పైన ఉంది కానీ చిట్వేలి లో వీఆర్వోలకు ప్రత్యేక కార్యాలయం ఉండడం ఆ కార్యాలయాల్లోని ఎక్కువ భాగం ఉండడంతో గ్రామాలలోని ప్రజలు మండలాలకు రావలసిన అవసరం వస్తున్నది. కావున విఆర్వోలు సచివాలయంలో పూర్తిస్థాయి విధులు నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారుసంబంధిత అధికారిని వివరణ అడగగా చిట్వేలి మండలానికి కొత్తగా రావడం జరిగిందని తన దృష్టికి సమస్య వచ్చిందని తక్షణమే మండల ఉన్నత అధికారులతో మరియు జిల్లా ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారాన్ని కురిచేస్తానని తెలియజేశారు.

## అక్రమ రెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధం...

**(మొదటి పేజీ తరువాయి)** నిరుద్యోగుల కోసం డీఎస్సీ పేరుతో కేవలం 6000 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేయడమే అన్నారు. ఈ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. అనంతరం మర్రి ప్రకాశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, ప్రజలకు అన్యాయం చేస్తుందన్నారు. నేడు ప్రభుత్వంపై విమర్శిస్తుంటి పత్రికలపై దాడులు చేపట్టడం జరుగుతుందన్నారు. అవిశ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అరాచకాలకు ఆగడాలకు అంతులేకుండా పోతుందన్నారు. యూత్ అధ్యక్షులు గంధం సునీల్ మాట్లాడుతూ డీఎస్సీ పేరుతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి గోపాల్ దాస్ ఏసుదాస్ మాట్లాడుతూ గతంలో డీఎస్సీ పేరుతో లక్ష ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఇప్పుడు కేవలం 6000 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయడం సిగ్గుచేటు అన్నారు. పట్నం ఆల్ఫ్రెడ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మూగల విజయకుమార్, ఆ విష రవి, బిరుచంద్ర కుమార్, ప్రసన్న, డానియల్, దేవకుమార్, మేరేష, రమేషు, బి సుబ్బు, పాల్ పీటర్, జయంతు, ఏ బాబు, నిఖిల్, స్టీఫెన్, తదితరులు పాల్గొన్నారు

## జ్యూస్ అనుకుని ఎలుకల మందు తాగిన యువకుడు

**మదనపల్లి క్రైమ్ మేదర్ న్యూస్** : పొరపాటున జ్యూస్ అనుకుని ఓ యువకుడు ఎలుకల మందు తాగాడు. ఈ ఘటన బి.కొత్తకోటలో గురువారం మధ్యాహ్నం జరిగింది. మండలంలోని బీరంగికి చెందిన సుదర్శన్(27) పొలం పనులు చేసుకుని ఇంటికి వచ్చాడు. దాహంగా ఉండటంతో ఇంట్లోని గ్లాసులో ఉన్న ఎలుకల మందు తాగాడు. తీవ్ర అస్వస్థతకు గురికావడంతో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్య అందించగా కోలుకుంటున్నాడు.



## ఎన్నోయేళ్ల నాటి కోనేరుకు మహర్దశ

**(మొదటి పేజీ తరువాయి)** ఈ కోనేటి గత వైభవ చరిత్ర ను స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఉపాధి హామీ ఎపిడి మధుబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. యుద్ధ ప్రాతిపదికన కోనేరు శుభ్రం చేయడంతో పాటు పూడికతీత పనులకు సైతం ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు ఏపీవో అంజనప్ప, ఇంజనీర్ రామన్న లు కోనేరు శుభ్రం చేసే పనులను వేగవంతం చేయాలని టెక్నికల్ అసిస్టెంట్ వెంకటరమణ, క్షేత్ర సహాయకుడు రమేష్ లను పురమాయించారు. గత మూడు రోజులుగా కోనేరు శుభ్రం చేయడానికి పెద్ద ఎత్తున కూలీలు తరలి రావడం పనులు ముమ్మరం గా నిర్వహిస్తున్నారు. కోనేరు శుభ్రం చేయడం పై స్థానిక ప్రజలు ఉపాధి హామీ అధికారులు, ప్రజా ప్రతినిధులను ప్రశంసించారు.

# బిజెపి జెండాను చూస్తే వణుకు పుడుతుందా?

**-దమ్ము ధైర్యం ఉంటే నిజం ఒప్పుకొని చూడండి!**

**-24 గంటల్లోపు చర్యలు లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే,,,**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనతల సురేష్,,,**

**ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్** గ్రామస్థాయిలో బిజెపి జండా చూస్తే కొన్ని పార్టీలకు వణుకు పుడుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనతల సురేష్ తెలియజేశారు. గురువారం ఒబులవారిపల్లి మండలం తల్లెం వారి పల్లి లో కొందరు ధ్వంసం చేసిన బిజెపి జెండా దిమ్మెలని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం తల్లెంవారి పల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ రెడ్డి సొంత స్థలంలో బిజెపి జాతీయ కార్యదర్శి మరియు అండమాన్ నికోబార్ ఇంచార్జ్ వై.సత్యకుమార్ ముఖ్యఅతిథిగా జనవరి 12న బీజేపీ జెండాను ఆవిష్కరించడం జరిగిందనీ, బిజెపి జెండాను చూసి ఓర్చలేని వైయస్సార్సీపి గుండాలు అర్ధరాత్రి ఫ్లెక్సీలను చింపేసి ఇనుప పోలును ధ్వంసం చేసి మాయం చేయడం జరిగిందనీ,ఈ పిరికిపంద చర్య వైఎస్ఆర్సిపి దౌర్జన్యానికి, గుండాయిజానికి నిదర్శనం అని, ఇక్కడి ప్రజా ప్రతినిధుల కనుసన్నల్లో ఈ దాష్టికానికి పాల్పడ్డారనీ ఆయన ఆరోపించారు. సీఎం సలహాదారుడు ఆ గ్రామానికి వస్తున్న సందర్భంగా కొంతమంది వైసీపీ గుండాలు అత్యుత్సాహం చూపించి ఇటువంటి పిరికిపంద చర్యలు చేయడం చుస్తుంటే , రాబోయే రోజుల్లో రాష్ట్రంలో, రైల్వే కోడూరులో వైఎస్ఆర్సిపిని పాతాళానికి బిజెపి తొక్కడం కాయంమని, జగన్ రెడ్డి పదవి పోతుందని యావతో రాష్ట్రంలో విధ్వంసానికి సిద్ధమంటూ అరాచక, అక్రమాలకు నాంది పలుకుతున్నాడన్నారు. రైల్వే కోడూరులో ఎర్రచందనం, మైనింగ్, ఇసుక లో కోట్ల రూపాయలు కుంభకోణం చేసిన ప్రజా ప్రతినిధులను ఇంటికి సాగనంపడం ఖాయమని, అనంతరం జైలుకు పంపడం ఖాయమనీ, రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రజలకు భయపడి పరదాలు కట్టుకొని పర్యటన చేస్తుంటే ,ప్రతిపక్ష బిజెపి జెండాని కూల్చి వేయడం దేనికి నాంది పలుకుతుందో ప్రజలకు సమాధానం చెప్పాలనీ, 24 గంటల్లో బిజెపి జెండా ను దొంగలించిన దుండగులను శిక్షించకపోతే తగిన మూల్యం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చెల్లిస్తుందనీ ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గ కన్వీనర్ చంగల్ రాజు , కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జయప్రకాష్ వర్మ, ఓబులవారిపల్లి, సీనియర్ నాయకులు తోట శ్రీనివాస్ , మండల అధ్యక్షుడు రాజగోపాల్ రెడ్డి మరియు గోవర్ధన్ రెడ్డి,అందరివాడు సుబ్బారావు, బాలసుబ్రమణ్యం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీశ్యామల మాతంగి అమ్మవారి ప్రతిష్ట



**చెన్నూరు మేజర్ న్యూస్ :** చెన్నూరు మండలం పుష్పగిరి రోడ్డులోని గోపవరం గ్రామానికి వెళ్లే దారిలో కాశీ పురం వద్ద నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్యామలా మాతంగి దేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గురువారం పుష్పగిరి పీఠాధిపతి జగద్గురు శ్రీ అభినవోద్ధాండ విద్యాశంకర భారతి స్వామి చేతుల మీదుగా శ్యామలా మాతంగి దేవి యంత్ర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం ఉదయం 10.39 గంటలకు జరిగింది.వేదపండితుల ఆధ్వర్యంలో ఉదయం నుంచి పూర్ణాహుతి,మహాకుంభ సంప్రోక్షణ,మహదాశీర్వచనములు చేసి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మండలంలోని ప్రజలతో పాటు ఇతర ప్రాంతాలలో నుంచి భక్తులు అధికంగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా చలువ పందిర్లు వేసి అన్ని ఏర్పాట్లు చేశారు.విగ్రహ ప్రతిష్ట అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఆక్కట్టుకున్న భజన కార్యక్రమం.ప్రతిష్ట సందర్బంగా శ్యామల మాతంగి అమ్మవారిని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి,సికే దీన్నే జడ్పిటీసి నరేన్ రామాంజుల రెడ్డి,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి లు అమ్మావారిని దర్శించుకున్నారు.

## నేడు 4 వ విడత ఆసరా కార్యక్రమం..

**పెద్దమండ్యం, మేజర్ న్యూస్:** పెద్దమండ్యం మండలంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు( శుక్రవారం) ఉదయం 10.00 గంటలకు తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆధ్వర్యంలో నాలుగవ విడత ఆసరా కార్యక్రమం మరియు గ్రామ వాలంటీర్ల సేవలకు పురస్కార ప్రధానోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని కావున మండల పరిషత్ అధ్యక్షులు, జడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, అందరు మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, స్త్రీశక్తి సిబ్బంది,మండల, గ్రామ మహిళ సమాఖ్యలు మరియు మండలంలోని అందరు ఆసరా పథకం లబ్ధిదారులు హాజరై సదరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో వెంకటరమణ తెలిపారు.

## ఆప్కాస్ గ్రీవెన్స్ మీటింగ్‌లో పాల్గొన్న స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డా" కళ్యాణ్ చక్రవర్తి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పొద్దుటూరు పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో ఆప్కాస్ గ్రీవెన్స్ మీటింగ్ ను స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్, భాస్కర్ లు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డా" కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ 2019లో సీఎం పాదయాత్రలో ఇచ్చిన హామీకి అనుగుణంగా సంస్థ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ప్రతి నెల రెండవ తేదీలోగా ఉద్యోగస్తుల జీతాలు అకౌంటులో జమ చేయడం జరుగుతుంది అన్నారు . ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తెస్తే సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మీదేవి ,మేనేజర్ ప్రదీప్ ,డీఈవోలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపిలో ఉన్నవారికి మళ్ళీ కండువాలు

### -టిడిపి వాళ్ళు పార్టీ మారారుని చెప్పడం హాస్యస్పదము : టిడిపి నాయకులు..

**కమలాపురం మేజర్ న్యూస్:** కమలాపురం నియోజకవర్గం లోని వీరపనాయని పల్లిలో వైసీపీలో ఉన్న వారికే మళ్లీ కండువాలు కప్పి, తెలుగుదేశం పార్టీ వాళ్లు వైసీపీ పార్టీలో చేరారు అని చెప్పడం హాస్యస్పదమని అలిదేన పంచాయితీ సర్పంచ్ ఓబులేసు, చిన్న ఓబులేసు, ఉత్తయ్య లు అన్నారు, కమలాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి టిడిపి నాయకులు మాట్లాడుతూ వైసిపి పార్టీలో ఉన్న వారికే మళ్లీ వైసీపీ కండువా కప్పి పార్టీలో చేరారూ అనడం అది వారికే సాధ్యమని అలిదినే వాసుదేవ రెడ్డి ఎమ్మెల్యే వద్ద దిగజారిపోయి రాజకీయం చేయడం ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు, మాపైన 6 తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని పేర్కొన్నారు.




## సీతారాముల వారి రథోత్సవం, కళ్యాణ మహెూత్సవం

**అన్నమయ్య మేజర్ న్యూస్:** శ్రీ భద్రాచల సీతారాముల వారి కళ్యాణ వైభోగం రండి దర్శించండి అందరూ ఆహ్వానితులే అని అభి కన్వెన్షన్ సుధా ఈవెంట్స్ లయాగార్డెన్స్ కార్యనిర్వాహకులు బెల్లం రామకృష్ణా ఒడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ ఫిబ్రవరి 27వ తేదీ సాయంత్రం 5.30 నిముషలకు అభి కన్వెన్షన్ నుండి శోభాయమానంగా శ్రీ సీతారాముల రథోత్సవం, చిత్తూరు రోడ్ మీదుగా శివాలయం, కాలనీ, బంగ్లా సర్కిల్ మీదుగా బస్టాండ్ నుండి గర్ల్స్ హైస్కూల్ మీదుగా గాలివీడురోడ్ ద్వారా లక్ష్మీపురం పుర వీధుల గుండా మదనపల్లి రోడ్ ద్వారా చెక్కుం పోస్ట్ నుండి అభికన్వెన్షన్ హాల్ వద్ద యాత్ర ముగింపు, జరుగు తుందన్నరు. కావున భక్తాదులందరూ స్వామి వారి ఊరేగింపులో పాల్గొనాలని తెలిపారు.అదేవిధంగాఫిబ్రవరి 28వ తేదీ అనగా బుధవారం అభి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 3.00 గంటల మధ్యలో భద్రాచల దేవస్థాన వేద పండితులచే నిర్వహించబడు ఈ మహత్తర కమనీయమైన శ్రీ సీతారాముల



కళ్యాణోత్సవాణ్ని కనులారా తిలకించి అన్నప్రసాదాన్ని స్వీకరించాల న్నరు. భక్తులకు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయనిభక్తాదులందరు విచ్చేసి భద్రాచల శ్రీసీతారాముల వారినిదర్శించి రథోత్సవం, కల్యాణోత్సవంలో పాల్గొని స్వామి వార్ల ఆశీర్వాదాలు పొందాలన్నారు. దివ్యదర్శన టికెట్లు ఉచితంగా ప్రచార వాహనం నుండి కాని అభి కన్వెన్షన్ హాల్ దగ్గర కానీ ముందుగానే పొందవచ్చునని కార్యనిర్వాహకులు తెలిపారు.

## వాలంటీర్ల సేవలు అమూల్యమైనవి

### -ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి

**చెన్నూరు మేజర్ న్యూస్ :** కరోనా కష్టకాలంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా వాలంటీర్లు అందించిన సేవలు అమూల్యమైనవని కమలాపురం శాసనసభ సభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు.చెన్నూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిడిఓ అధ్యక్షతన వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ రాజేంద్రప్రసాద్ రెడ్డి,సికేదిన్నె జడ్పిటిసి పి.నరేన్ రామాంజులరెడ్డిలు ముఖ్య అతిథిలుగా విచ్చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పింఛన్లు మొదలుకొని అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హత ఉంటే చాలు కులమతాలకు అతీతంగా పథకాల అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అవినీతి లేని పాలను అందించడంలో జగనన్న కోసం సైనికులుగా పనిచేసిన వాలంటీర్లు ప్రభుత్వం గుర్తించడం అభినందనీయమన్నారు.వాలంటీర్లు ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించారన్నారు. వాలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందని వ్యవస్థ ఇలాగే కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి వాలంటీర్ పై ఉందన్నారు. అందరూ సమిష్టిగా కృషి చేసి మళ్లీ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చేలా పనిచేయాలని కోరారు.ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా వ్యవహరిస్తున్న వాలంటీర్ల సేవలను ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు అభినందిస్తున్నాయని హర్షం వ్యక్తం చేస్తూ వారికి అభినందనలు తెలిపారుఅత్యంత సేవలు



అందించిన వాలంటీర్లకు సేవారత్న,సేవా మిత్ర అవార్డులు అందించి వారిని శాలువాలు కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి, సికే దీన్నే జెడ్పిటిసి నరేన్ రెడ్డి, కన్వీనర్ జి. ఎన్.భాస్కర్ రెడ్డి,ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్,ఆర్ వి ఎస్, సొసైటీ అధ్యక్షులు ఆర్,అల్లి శ్రీరామ్మూర్తి,చిన్న పరిశ్రమ శాఖ డైరెక్టర్ సుబ్బారెడ్డి,ఉపాధ్యక్షులు ఆర్ఎస్సార్,టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి,యువ నాయకులు దిలీప్ రెడ్డి, సర్పంచులు సుదర్శన్ రెడ్డి సొంతం నారాయణరెడ్డి,తుంగా చంద్రశేఖర్ యాదవ్,నాయకులు ఎర్రసాని మోహన్ రెడ్డి,రఘురాం రెడ్డి,పుల్లారెడ్డి,వారిష్, శ్రీనివాసరాజు,చంద్రశేఖర్ రెడ్డి,టి.ఎన్,చంద్రారెడ్డి,పిచ్చయ్య,నిరంజన్ రెడ్డి,జుమన్, ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ, అని సచివాలయ సెక్రటరీలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మసీదు స్థలం కొరకు నిరాహార దీక్ష చేపట్టిన ముస్లిం మైనార్టీలు

**రాయచోటి, మేజర్ న్యూస్:** మసీదు స్థలాన్ని పూర్తిగా షాహి జామియా మసీదు కమిటీ కి స్వాధీన పరచాలని జామియా మసీదు కమిటీ మాజీ అధ్యక్షుడు, సివిల్ రైట్ యాక్టివిస్ట్ డాక్టర్. హుస్సేని అన్నారు. గురువారం స్థానిక జామియా మసీద్ మినార్ ఎదురుగా మసీదు స్థలం కోసం మరి కొంత మంది ముస్లిం మైనార్టీ పెద్దలతో కలిసి ఆయన నిరాహార దీక్షలు చేపట్టారు. మొత్తం 12.5 ఎకరాల జామియా మసీదు స్థలంలో 4 ఎకరాల స్థలాన్ని కమిటీ కి కేటాయిస్తామని గతంలో మైనార్టీలకు ఒక ముఖ్యమంత్రి మాట ఇచ్చి మడమ తిప్పారని, మరో ముఖ్యమంత్రి మాటిచ్చి మరిచారని, మరో ఇంకో ముఖ్యమంత్రి కనుమరుగయ్యారని ఆయన అన్నారు.ఎన్నికల సమయంలో మైనార్టీల ఓట్లు దండుకొని నాయకులు వివిధ హెూదాలను అనుభ విస్తూ మైనార్టీల సహాయాన్ని మర్చిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మా మసీదు స్థలం మాకు అప్పగించేంతవరకు నిరాహార దీక్షలు కొనసాగు తాయన్నారు.మైనార్టీలకు మద్దతు ప్రకటించిన నాయకులకే ముస్లిం ల మద్దతు ఉంటుందని ఆయన చెప్పారు. జామియా మసీదు స్థలాన్ని స్వాధీన పరుస్తామని అధికార ప్రభుత్వం, గత ప్రభుత్వాలు కేవలం మాటలకే పరిమితం చేశారని ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదని విమర్శించారు. అధికారం కోసం రాజకీయ పార్టీ నాయకులు హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుంటు న్నారని అధికారం ఏర్పడిన తర్వాత జామియా స్థలము ఊసే లేకుండా పోతుందనిఆయన మండిపడ్డారు. రాయచోటి సబ్ డివిజన్ అయిన తర్వాత జామియా మసీదు స్థలం 5 ఎకరాల 50 సెంట్లు ప్రభుత్వ కళాశాల నుండి బదిలీ తర్వాత ఆ స్థలం కొలతలు వేసి స్వాధీన పరుస్తామని చెప్పి మాటలకే పరిమితం చేశారని మండిపడ్డారు. అధికార ప్రభుత్వం జామియా మసీదు స్థలాన్ని అప్పగించేంతవరకు నిరాహార దీక్షలు కొనసాగుతాయన్నారు. ఈకార్యక్రమంలో ముస్లిం మత గురువు సర్కాజీ షర్ఫుద్దీన్, అజీజుర్ రెహ్మాన్, ఖదీర్, సలాం, తాలిబ్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.





## రైతుల శ్రేయసే నా అభిమతం..ఎంత ఖర్చైనను నేనే భరిస్తా

### -సర్పంచ్ యనమల సుధాకర్

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల పెద్ద చెరువు నుండి ప్రధాన కాలువ పూర్తిగా పూడిపోవడంతో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ను రైతులు తన గోడును విన్నవించుకున్నారు. పోరుమామిళ్ల చెరువు నుండి ప్రధాన కాలువ క్రింద దాదాపు 8 వందల ఎకరాల సాగుభూమి కలదు. ఈ ప్రధాన కాలువ నుండి పోరుమామిళ్లలోని మలకత్వకు మరియు రెడ్డి కొట్టాల చెరువుకు అలాగే అక్కడి నుండి రంగసముద్రం చెరువుకు నీరు చేరుతుంది. పంటలు ఎండిపోతున్న తరుణంలో అధికారులు గాని మరియు ప్రస్తుత అధికార వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు స్పందించకపోవడంతో రైతులు మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్‌ను రైతులు ఆశ్రయించారు. అనంతరం రైతుల గోడు ను ఆలకించి ఎంత ఖర్చు అయినను సరే అని తన సొంత నిధులతో కాలువ పూడిక సుబ్రపరిచేందుకు పూనుకొన్నారు. ఈ కాలువ పూడిక సుబ్రపరచడం వల్ల దాదాపు 300 ఎకరాల సాగుభూమికి నీరు అందివ్వడం జరుగుతుందని రైతులు పేర్కొన్నారు. అలాగే ప్రధాన కాలువ పూడిక శుభ్రం చేయడం వలన పోరుమామిళ్ల పట్టణంలోని పెద్ద మొలకత్తువ కు నీరు చేరి గ్రౌండ్ వాటర్ పెరగడం వలన పట్టణంలో రాబోవు వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి నివారణకు కట్టడి చేయవచ్చని రైతుని తెలిపారు. పూడిక పనులు చేపట్టేందుకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ యనమల సుధాకర్ ను రైతులు అభినందించడం జరిగింది. రైతులకు ఎంతటి కష్టం వచ్చినను తమ దృష్టికి వస్తే సకాలంలో స్పందిస్తానని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సీత వెంకట సుబ్బయ్య ఇమామ్ హుస్సేన్ లేత్ మిషన్ షరీఫ్ మాజీ ఎంపీటీసీ సెట్టెం ప్రతాప్ మరియు రైతులు పాల్గొన్నారు.

## 20 మద్యం బాటిళ్లు పట్టివేత



**దువ్వూరు, మేజర్ న్యూస్:** దువ్వూరు మండల పరిధిలోని చింతకుట గ్రామ పంచాయతీ లోని దర్గా చెందిన చింతకుట సుబ్బారాయుడుఅను వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద 20 మద్యం బాటిల్లను స్వాదీనం చేసుకొన్నట్లు హెడ్ కానిస్టేబుల్ వి.ఎస్. దేవ ప్రసాద్ తెలిపారు. గురువారం పోలీసు స్టేషన్‌కు అందిన సమాచారం మేరకు చింతకుట గ్రామ పంచాయతీ లోని దర్గాకు చెందిన సుబ్బారాయుడు అతని వద్ద ఉన్న 20 బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఏ ఎస్ ఐ లు భూషణం, రమణమూర్తి ,తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్..

**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని గూడుపల్లి సమీపంలో గురువారం సాయంత్రం పేకాట ఆడుతున్నారని సమాచారం అందడంతో ఎస్సై తిప్పే స్వామి తన సిబ్బందితో దాడులు జరిపి ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ 6410/- స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రాజీనామా చేయాల్సి వస్తే పదవికి, పార్టీ సభ్యత్వానికి కలిపి రాజీనామా చేయాలి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రాజీనామా చేయాల్సి వస్తే పదవికి, పార్టీ సభ్యత్వానికి కలిపి రాజీనామా చేయాలని 19వ వార్డు వైసీపీ ఇంచార్జ్ నీలాపురం చాంద్ బాష స్పష్టం చేశారు. గురువారం స్థానిక 19వ వార్డులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కౌన్సిలర్ షేక్ మునీర్ వార్డు ప్రజలకు సుపరిచితులు కాదని, కానీ ఆయనకు టికెట్ రావడానికి, గెలిచేందుకు తాను, తన స్నేహితులంతా కలిసి గెలిపించామని గుర్తు చేశారు. కానీ ఆయన గెలిచాక రెండు మూడు నెలల లోపే పేదల ఇళ్ల నిర్మాణం విషయంలో ప్రజలకు దూరమై ప్రజల ముందు దోషిగా నిలబడి వార్డు లో స్వయంగా విలువ కోల్పోయేవారన్నారు. వెంటనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గత వైసిపి వార్డు ఇన్చార్జి రాంభూపాల్ రెడ్డి, స్థానిక వార్డు నాయకులు సలీం, శశిధర్ రెడ్డి, షబ్బీర్, అమీర్, అమీర్ అంజా, కుమార్, బాష తదితరులు పాల్గొన్నారు.



# విలువలతో కూడిన బోధన చేయాలి : ఆర్జేడీ రాఘవ రెడ్డి




**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలం లోని భారత్ ఇంజనీరింగ్ కళాశాలలో మండల స్థాయి క్విజ్ పోటీలు మండల విద్యాశాఖ అధికారి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి ఎద్దుల రాఘవరెడ్డి జిల్లా విద్యా శాఖధికారి అనురాధ, సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను పోటీ పరీక్షల ద్వారా వెలికి తీసే భాగంలో మండల వ్యాప్తంగా ఐదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలు మెరిటోరియస్ ప్రశంస పత్రాలు ద్వారా ఆ విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో ఆర్జెడి రాఘవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించే దిశగా విద్యాబోధన జరగాలని అదేవిధంగా విద్యార్థులు విద్యార్థి దశ నుంచే సేవా గుణాలు అలవర్చుకొని ఉన్నత స్థానంలోచేరుకోవాలన్నారు. రానున్న కాలంలో ఇలాంటి టాలెంట్ టెస్ట్ లు మండల స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయిలో మరియు జోనల్ స్థాయిలో నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు, అదేవిధంగా ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు తరగతి గదిలో క్లాస్ సెమినార్స్ ద్వారా అదేవిధంగా గ్రూప్ డిస్కషన్స్, ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచాలన్నారు అదేవిధంగా ప్రతి విద్యార్థి దశనుంచే కాంపిటీటివ్ స్పిరిట్ను అలవర్చుకొని ఉన్నత స్థానం చేరుకోవాలన్నారు, అదేవిధంగా జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం ,జ్ఞానంతో పాటు లోకజ్ఞానం అదేవిధంగా ఆధ్యాత్మిక భక్తి భావాలు ఉండాలన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థికి చదువుతోపాటు ఆటలు ,పాటలు, మాటలలో మంచి నైపుణ్యం పొంది భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చే విధంగా విద్యాభ్యాసం జరగాలన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి నిజజీవితంలో రాణించాలంటే ఏకాగ్రత ఎంతో ముఖ్యమని మన మనస్సు మన అధీనంలో ఉంటే మన మనస్సే మనకు ఆత్మ బంధువు అని మన మైండ్ మన మనస్సు మన అధీనంలో లేకపోతే మన మనస్సే మనకు ప్రబల శత్రువుగా వ్యవహరిస్తుందని ప్రతి విద్యార్థి చదువు పైన ఆసక్తి పెంచుకొని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు ఈ సమాజంలో పేదరికం పోవాలన్న తల్లిదండ్రులకు గౌరవం దక్కలన్న సమాజ పురోగతి చెందాలన్నా విద్యార్థులకు చదువు ఒకటే మార్గమని చదువుకు మించిన ఆస్తి మరొకటి లేదన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతిభను వెలికి తీసే కార్యక్రమంలో భాగంగా టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు, అదే విధంగా రానున్న కాలంలో ప్రతి పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను వెలుగు తీసే విధంగా టాలెంట్ టెస్ట్ లు క్విజ్ పోటీలు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఐ ఈ డి కోఆర్డినేటర్ మిట్ట కేశవరెడ్డి ఎస్టియు రాష్ట్ర నాయకులు బాలగంగి రెడ్డి అదే విధంగా ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి విద్యార్థులు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా విలేకరులపై దాడులు చేయడం సమంజసమా!



**కలసపాడు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పరిపాలన చేయాల్సిన పరిస్థితులను బట్టి మన ప్రజలకు పత్రికల ద్వారా మీడియా నుండి సమాచారాన్ని తెలియజేస్తున్న పత్రికలపై పాలక ప్రభుత్వం విషయం చిమ్మడం దుర్మార్గమైన చర్య అని బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సాధనకారి రంతూ, తెలుగుదేశం పార్టీ కలసపాడుమండల అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, పార్టీమండల అధ్యక్షులు రామచంద్రారెడ్డి ,కనుమర్లపుడి రామచం ద్రరావు, పలువురు మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ప్రతిపక్షాల గొంతు నొక్కడం ప్రతిపక్ష పార్టీలను పూర్తిగా లేకుండా చేయాలనే దురుద్దేశంతో పాలకులు ఇతర పార్టీల నాయకులపై కార్యకర్తలపై విషం చిమ్ముతున్నారనివారు విమర్శించారు. ఈ విషయంపై అధికారులకు అధికారులకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం అన్ని పార్టీలను రాజకీయ నాయకులను సరిసమానంగా సమతూకంగా చేస్తూ ప్రతిపక్ష పార్టీలకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరుతున్నామని వారు కోరారు లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో ప్రభుత్వ విధానాన్ని ఎండబెట్టి ప్రజలను చైతన్యవంతులను చేసి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాన్ని విడనాడాలని అందుకు అనుగుణంగా పాలకులు ప్రభుత్వ అధికారులు అందరినీ సమానంగా చూసి ప్రతిపక్ష పార్టీలకు సహకరించ వలసిందిగా కోరుచున్నామని

## పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** సుమారు 9 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరైన పలువురు లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ పంపిణీ చేశారు. పట్టణంలోని శ్రీరాములపేటలోని ఆయన కార్యాలయంలో దేవాంగ పేటకు చెందిన దివంగత పోసా చంద్రశేఖర్ అనారోగ్యంతో కర్నూలు ఒమేగా హాస్పిటల్స్, బెంగుళూరు సెయింట్ జాన్స్ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ నందు వైద్యానికి అయిన ఖర్చులకు వారి భార్య గురులక్ష్మీదేవి సమర్పించిన 4.50 లక్షల రూపాయల బిల్లులను స్వయంగా జగన్మోహన్ రెడ్డితో మాట్లాడి 3,50,000 రూపాయలను, అదేవిధంగా వైయస్సార్ జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన మరో ముగ్గురికి తమ వైద్యానికి అయిన ఖర్చులకు ప్రభుత్వం సీఎం సహాయనిధి నుండి మంజూరు చేసిన సుమారు 5.50 లక్షల రూపాయల విలువగల చెక్కులను మొత్తంగా తొమ్మిది లక్షల రూపాయలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## నిత్యవసర సరుకుల నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవు

### - జిల్లా పౌర సరఫరాల అధికారి కే.రఘురాం

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** చౌక దుకాణాలకు సరఫరా చేయు నిత్యావసర సరుకులలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫరాల అధికారి కె రఘురాం పేర్కొన్నారు.మండల కేంద్రము లోని లక్కిరెడ్డిపల్లె పౌరసరఫరాల గోదామును గురువారం ఆయన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదాములో నిల్వ ఉన్నటువంటి బియ్యము,చక్కెర,కంది బేడలు,గోధుమపిండి, అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ చేయు టేక్ హోమ్ రేషన్ కంది బేడలు,పామ్ ఆయిల్,3కేజీ ల బియ్యం మరియు మధ్యాహ్న భోజన పథకం కింద సరఫరా చేయు రాగి పిండి,బెల్లం పొడి తదితర వస్తువుల నాణ్యతలను,నిలువల తయారీ తేదీ మరియు గడువు ముగింపు సమయంను క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రతి ఒక్క చౌక దుకాణానికి బియ్యంను కచ్చితంగా తూకాలు వేసి పంపిణీ చేయాలని గోదాము ఇన్చార్జికు ఆదేశించారు.అనంతరం గోదాము దస్త్రాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గోదాము ఇంచార్జి మల్లికార్జున బాబు, సిబ్బంది పాల్గొన్నారు.



# 6వ రోజు బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకి గ్యారెంటీ



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** స్థానిక మునిసిపల్ పరిధిలో మైదుకూరు రోడ్డు లో 15వ వార్డ్ బాలాజీ నగర్ 1 వ వీధి గురువారం 15వ వార్డ్ బాలాజీ నగర్ 1వ వీధి వద్ద నుండి బాబుష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచిన టిడిపి రాష్ట్ర నాయకులు సియం సురేష్ నాయుడు రెడ్డిప్రొద్దుటూరుమాజీపట్టణఅధ్యక్షులు నల్లబోతుల నాగరాజు 10 వార్డ్ ఇంచార్జి బీసీ నాయకులు, సన విజయ్ భాస్కర్‌రెడ్డి జిల్లా కార్యనిర్వక కార్యదర్శి,చలమయ్య 9 వార్డ్ ఇంచార్జి,చెన్నయ్య,8 వార్డ్ ఇంచార్జి,షబ్బీర్ 13 వార్డ్ ఇంచార్జి,ఖలీల్ భాషా 23,24, వార్డ్ ఇంచార్జి టౌన్ బ్యాంకు డైరెక్టర్, షేక్ ఖాదర్ వల్లి 25 వార్డ్ ఇంచార్జి జిలాన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెలలింగారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు, వి.ఎస్ ముక్తి యర్ రాష్ట్ర కార్యనిర్వాహకకార్య దర్శి, శెట్టిపల్లి ప్రభాకర్‌రెడ్డిరాజుపాలెం మండలం మాజీ ఎంపీపీ, ఈ వి.సుధాకర్ భాషజనసేనప్రోగ్రాంకమిటీమెంబర్, టి మహబూబ్ బాషా కడప జిల్లా పార్లమెంటు మైనారిటీ సెక్రటరీ,బీటెక్ భాష, ఖలీల్ ,బషీర్,రసూల్, దాదా పీర్,మైను,మస్తాన్,సారధి నాయుడు, సందీప్ నాయుడు, జన సేన ,దస్తగిరి,చెన్నయ్య,నిజాం జన సేనవంశీ, నాయబ్ రసూల్, రామకృష్ణ నాయుడు, ఉమా రెడ్డి పొట్ల దుర్తి,జగన్ నాయుడు,పొట్లదుర్తి, వెంకటరమణ నాయుడు మీనాపురం,రమణారెడ్డి అరకటవేముల,రామకృష్ణనాయుడు,అరకట వేములవేముల,పల్లిసాయిరామ్,జయరాజ్, హిదాయత్.. పొద్దుటూరు తెలుగు యువత కార్యదర్శి పల్ల సాయిరాం,టీడీపీజనసేన నాయకులు, కార్యకర్తలు నందమూరిఅభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి వివాహ ఆహ్వానం అందించిన కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** తన వివాహానికి హాజరుకావాలని పులివెందుల 12వ వార్డు కౌన్సిలర్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డికి వివాహ ఆహ్వన పత్రిక అందజేశారు. గురువారంతాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో పులివెందుల మున్సిపల్ రెండో వైస్ చైర్మన్ హఫీజ్ తో కలిసి 12వ వార్డు బాకరాపురం కౌన్సిలర్ రాజ శేఖర్ రెడ్డి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి ఆహ్వన పత్రిక అందించి వివాహానికి హాజరై ఆశీర్వదిం చాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి రవి శేఖర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గంగాయపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా శ్రీ సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ట..



**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గంగాయపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు, ప్రధానోపాధ్యాయులు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో భోగ చిన్నయ్య సహకారంతో శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించామన్నారు, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వల్లూరు సర్పంచ్ తాడిగొట్ల శ్రీనివాసులు రెడ్డి. విద్య కమిటీ చైర్మన్ సుబ్బారెడ్డి, గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు, గురువారం వేద పండితుల చేత ఉదయం7గంటలకు గణపతి పూజ, సరస్వతి దేవికిజలాధివాసము,ధాన్యదివాసము, పంచామృత, అభిషేకము హెూమము చేసి శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట చేశారు, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం తదనంతరం కార్యక్రమంకు వచ్చిన వారిని వేద పండితులు ఆశీర్వదించారు, వల్లూరు సర్పంచ్ తాడిగొట్ల శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ చదువుకునే విద్యాలయంలో శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట చేయడం అభినందనీయమన్నారు, ఆ సరస్వతి దేవి వలన ఈ పాఠశాల నందు ప్రతి ఒక్కరికి చదువుఅబ్బాలని చదువుకునే పిల్లలంతా గొప్పగా ఎదగాలని అన్నారు, విగ్రహ దాత శ్రీ భోగ చిన్నయ్య ను అభినందించారు, అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు,**వల్లూరు మండలంలో మండల విద్యాశాఖ అధికారులు ఇద్దరుఉన్నప్పటికీమండల పరిధిలోని గంగాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టకు గైర్హాజరు..** ఈకార్యక్రమంలోమధుసూదన్‌రెడ్డి, నారాయణరెడ్డి, సుబ్బరామిరెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలు, వల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు డాక్టర్ శ్రీనివాసులు, మండల పరిధిలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు..



# ఎంపీ సహకారంతో పట్టణంలో అభివృద్ధి పనులు వేగవంతం

### – నియోజకవర్గం వైకాపా ఇంఛార్జ్ నిస్సార్ అహమ్మద్ – ఘనస్వాగతం పలికిన 22వ వార్డు కౌన్సిలర్ ముబీనా సలీం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సహకారంతో 22వ వార్డులో పెండింగులో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని మదనపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ నిస్సార్ అహమ్మద్ అన్నారు.గురువారం 22వ వార్డు కౌన్సిలర్ ముబీనా సలీమ్ ఆధ్వర్యంలో 6.8 లక్షల సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మదనపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ నిస్సార్ అహమ్మద్,ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాం,మదనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి,జడ్పిటిసి ఉదయ్ కుమార్ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా,క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు బోనాసి జాన్ బాబు మరియు కౌన్సిలర్లు, వైకాపా నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా షమిమ్ అస్లాం మాట్లాడుతూ అత్యధికంగా ముస్లిం మైనార్టీలు ఉన్న 22 వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్స్ తో అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు.ఈ వార్డులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచించారు.నియోజకవర్గ ఇన్చార్జ్ నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ నిధుల కొరతతో వార్డులో ఆగిపోయిన అభివృద్ధి పనులను ఎట్టకేలకు పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. త్వరలో రంజాన్ నెల ప్రారంభమవుతున్న దృష్ట్యా వార్డు ప్రజలకు అసౌకర్యం కలవకుండా పనులు పూర్తి చేస్తామన్నారు.వార్డులో ఉన్న సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువెళ్లి వారి సహకారంతో ఈ పనులు పూర్తిచేసే పూర్తి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.మనుజా రెడ్డి మాట్లాడుతూ వార్డులో నెలకొన్న పరిస్థితులు దృష్ట్యా పార్టీ ఇంచార్జ్ మరియు ఏపీఎండిసి చైర్ పర్సన్ల సహకారంతో సమస్యను ఎంపీ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే విధంగా మున్సిపల్ సాధారణ నిధులతో ఈ పనులు పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు.రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. జడ్పిటిసి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో రోజులుగా రోడ్డు నిర్మాణం కోసం చేస్తున్న ప్రయత్నం ఎట్టకేలకు ఫలించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఎంపీ పార్టీ ఇన్చార్జిల సహ కారంతో మున్సిపల్ చైర్ పర్సన్ చొరవతో పనులు పూర్తి చేయడాన్ని వార్డు ప్రజలు స్వాగతిస్తారని పేర్కొన్నారు. అంతకుముందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిస్సార్ అహమ్మద్ మరియు పిఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాంలకు వార్డు కౌన్సిలర్ ముబీనా సలీం ఘనంగా స్వాగతం పలికారు.అలాగే సంప్రదాయ బద్ధంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి సిసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ,కౌన్సిలర్లు ఈశ్వర్ నాయక్,సాయి శేఖర్ రెడ్డి,నర్రి బాబాయ్, ఎస్.వి.రమణ, వెంకట శివారెడ్డి,కొండుపల్లి ప్రసాద్ బాబు,శ్రీనివాసులు, ఇర్ఫాన్ ఖాన్,రేణుక, సర్పంచ్ సుబ్రహ్మణ్యం, జేసిఎస్ఇంచార్జ్‌బావాజాన్,యువనాయకులు హర్ష, టైలర్‌రఫీపెద్దసంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి



గండికోటలో గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి లు సంయుక్తంగా పేర్కొన్నారు గురువారం సాయంత్రంజమ్మలమడుగు మండలం గండికోట గ్రామం లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ జనంతో మమేకమైన ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి ఎమ్మెల్సీ పోన్నపు రెడ్డి రామసుబ్బారెడ్డి ఈ సందర్భంగా జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, ప్రజలు సమస్యలను తెలుసుకుంటూ మరొకసారి జగనన్నను ముఖ్యమంత్రి గెలిపించుకోవలసిన భాద్యత మన అందరిదే అని తెలియచేశారు ప్రతి ఒక్కరికి ప్రతి పేదవానికి జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేతివృత్తుల దారులకు చేయూతను అందిస్తుందని మరవకుండా ప్రతి ఒక్కరూ పేద బడుగు బలహీన వర్గాల కోసం పనిచేయడం జరుగుతుందన్నారు అలాగే జగన్ అన్న పెట్టే సంక్షేమ పథకాలను వాలంటరీ ద్వారా ప్రజలకు ప్రతి ఇంటికి పథకాలను అందించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో శివకృష్ణ వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆటో డ్రైవర్స్‌కు అవగాహన కార్యక్రమం



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** స్థానిక మునిసిపల్ పరిధిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు గురువారం సాయంత్రం ఆటో డ్రైవర్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక డీఎస్పీ మురళీధర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ లు తప్పక యూనిఫాం ధరించాలని, అన్ని సరియైన వాహన పత్రాలు కలిగి ఉండాలని, రహదారి నిభంధనలు పాటించాలని, ట్రాఫిక్ నియంత్రణలో, నేరాల గురించి సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ యుగంధర్, ఎస్సై రాధాకృష్ణ లు తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల పేరుతో జగన్ ప్రభుత్వం దోపిడే దోపిడీ

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** బాబు ష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 70 వరోజు గౌరమ్మ కట్ట వీధి,కొప్పురపు సుబ్బయ్య, వీధి,సంజీవ కొండయ్య వీధి,పూల అంగల్లు సందులు,మెయిన్ బజార్ నందు తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటాప్రచారం మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి , పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య యువనాయకులు నంద్యాలకొండారెడ్డి మాజీ తెదేపా పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు మాజీ మండల అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి నారాయణ సత్యనారా యణ కోట రమేష్ కోట నరసింహారావు నటకల సతీష్ కుమార్‌కార్యక్రమంలో అర్కటవేములకృష్ణారెడ్డి వద్దిబాలుడు తలారిపుల్లయ్య పల్లా శంకర్ నారాయణ బోనం గురివిరెడ్డి మార్తల గురివిరెడ్డి రాజుపాలెం శ్రీనివాసులరెడ్డి శెట్టిపల్లె భాస్కర్ బద్వేలి రవీంద్రారెడ్డి చీమల రాజశేఖరరెడ్డి సుబ్బారెడ్డి వద్ది ఓబులేసు తలారి రమేష్ వంగల నారాయణరెడ్డి రాజుపాలెం శివారెడ్డి దస్తగిరి రిటైర్డ్ లెక్చరర్ చౌటపల్లె రమణారెడ్డి చౌటపల్లె కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**యర్రగుట్ల మేజర్ న్యూస్ :** పార్టీ కార్యాలయాలు, నియోజకవర్గ పరిధిలోను, మండల పరిధిలలోను , పార్టీ కార్యాలయాలను ప్రారంభిస్తుంటారు కానీ, ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండే విధంగా జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి, మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో, గ్రామపార్టీపెద్దలతోగురువారంవైయస్సార్సీపికార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలు వైఎస్ఆర్సిపిలో చేరాయి. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బాలయ్య, యర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్ మెట్టుపల్లె కొండారెడ్డి, వైఎస్ఆర్సిపి మండల నాయకులు గరిశా శ్రీనివాసరెడ్డి, నాయకులు మదన్ మోహన్ రెడ్డి, రఘునందన్ రెడ్డి రామాంజనేయ రెడ్డి, రాజ్ బహుదూర్, మాజీ ఎంపీటీసీలు ముస్తఫా,ప్రతాప్, ఎంపీటీసీ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




## పంచముఖి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరు మేజర్‌న్యూస్** : మైదుకూరు మున్సిపాలిటీ 19 వ వార్డు శ్రీనగరం గ్రామంలో పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ఆలయ కమిటీ ఆహ్వాన మేరకు పూజ కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి మరియు మాజీ టీటీడీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలుఅందించారు ఆలయ నిర్వాహకులు పుట్టా సుధాకర్ యాదవ్‌ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు టౌన్ టీడీపీ అధ్యక్షులుదాసరి బాబు, బిఎన్ శ్రీనివాసులు, బండి రెడ్డయ్య, బిఎస్ శ్రీనివాసులు, గోసెట్టి వెంకటరమణ,కామనూరు శ్రీనివాసులు,అమీర్ భాష, హరి, తిరుమలేష్,శ్రీనివాసులు,సిలుంగారీకృష్ణమూర్తి,లక్ష్మీనారాయణ, అమర్, గోవిందు,మురళి,ప్రసాద్,చిన్న సుబ్బయ్య తదితర నేతలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

### ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో నరసింహారెడ్డి వర్ధంతి కార్యక్రమాలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోని "ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల"లో ప్రథమ స్వాతంత్ర సమర యోధుడు "ఉయ్యాల వాడ నరసింహారెడ్డి వర్ధంతి" కార్యక్రమం గురు వారము 22 ఫిబ్రవరి జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్, ఇతర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు, అనం తరం విద్యార్థులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవిత చరిత్ర గురించి క్లుప్తంగా కార్యక్రమంలో మాట్లాడారు. అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్. బేగ్ మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపకార్థం కేంద్ర ప్రభుత్వం తపాలాబిళ్ళ ఆవిష్కరించిందని, రాష్ట్ర ప్రభుత్వంకొత్తగాఏర్పడిన కర్నూల్ విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ రాజేష్, అధ్యా పకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ జయమ్మ, డాక్టర్ సాయి శ్రీనివాస్, ఎన్. వి. సుబ్బారెడ్డి, కె. సుబ్బారెడ్డి, డాక్టర్ కె. రాజశేఖర్ కళాశాల సిబ్బంది శ్రీమతి కవిత, శ్రీమతి సుధారాణి, లక్ష్మి నారాయణ, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగాఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి -రెడ్డిసంఘంజిల్లాఅధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర సమర యోధులు తెలుగు తొలి విప్లవకారుడు,రేనాటి సూర్యుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటిష్ వారిని ఎదిరించి వారికి ముచ్చెమటలు పట్టించిన మహా గొప్ప వ్యక్తి అని ,ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పొద్దుటూరు పట్టణంలోని వివేకానంద క్లాత్ మార్కెట్ ఎదురుగా ఉన్న స్వాతంత్ర సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ వారిని ఎదిరించి వారికి మూడు చెరువుల నీళ్లు తాగించిన స్వాతంత్ర సమరయోధులు, తెలుగు తొలి విప్లవ వీరుడు ,రేనాటి సూర్యుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని పేర్కొన్నారు. తొలి స్వాతంత్ర ఉద్యమానికి 100 సంవత్సరాల ముందే దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిని ఎదిరించి వారికి ముచ్చెమటలు పట్టించిన వ్యక్తి నరసింహారెడ్డి అని పేర్కొన్నారు. 1847 ఫిబ్రవరి 22వ తేదీన జిల్లేటి వద్ద బహిరంగంగా నరసింహారెడ్డిని ఉరి తీసింది బ్రిటీష్ ప్రభుత్వం అని వారు ఆవేదన వ్యక్తంచేశారు. స్వాతంత్రం కోసం పోరాడే విప్లవకారులను భయ భ్రాంతులకు గురి చేసే విధంగా 1877 వరకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తలని కోయిలకుంట్ల కోటలో ఉరి కొయ్యకు వేలాడదీశారని వారు గుర్తు చేశారు. అలాంటి గొప్ప విప్లవకారుని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు మీద పోస్టల్ స్టాంప్ ను విడుదల చేసిందన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి వర్ధంతిని నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. నరసింహారెడ్డిది కూడా కడప జిల్లా నే ఒకప్పుడు కోయిలకుంట్ల కడప జిల్లాలో భాగమే, తరువాత కర్నూలు జిల్లాలో కలిపారన్నారు.అందువలన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కడప జిల్లా వాసిని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఎపి రెడ్డి సంఘము



అధ్యక్షుడు గజ్జల పెద్దవేమరెడ్డి, ప్రొద్దుటూరు మండలఉపమండలాధ్యక్షులుఆసం దస్తగిరిరెడ్డి,రెడ్డి సంఘము నాయకులు బొమ్ము లక్ష్మీ పుల్లారెడ్డి, కె.సి.ఓబులరెడ్డి, కోట ఓబులరెడ్డి, పాలగిరి కేశవరెడ్డి, వంగల వెంకటేశ్వరరెడ్డి, బద్రి లక్ష్మీ రంగారెడ్డి,బంక లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కలికిరి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా:కలికిరి బ్రిటీష్ సామ్రాజ్య పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడి,వారి గుండెల్లో గుబులు పుట్టించి, పరుగులెత్తించిన ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి అంటూ సత్య నారాయణ రెడ్డి పేర్కొన్నారు.కలికిరి పట్టణంలోని ధరణీ హోటల్ ఆవరణలో,రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు రాంప్రసాద్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 177వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం కడప,కర్నూలు,అనంతపురం, బళ్ళారి నగరాల్లో పాలేగాళ్ళు నాయకులుగా ఉండేవారని వాళ్ళ పెత్తనాన్ని అణగదొక్కుతూ వారిఆస్తులను కాజేయడానికి ప్రయత్నించిన బ్రిటిష్ పాలకులపై తిరుగుబాటు చేసిన తొలి స్వాతంత్ర పోరాట సమరయోధుడని అన్నారు.బ్రిటీష్ పాలకుల కార్యకలాపాలకు వ్యతిరేకంగా విప్లవాన్ని తీసుకొచ్చి,తెలుగు వారి పౌరుషాన్ని రుచిచూపించి, బ్రిటీష్ దురాగత, దురహంకార పాలనపై సమరశంఖం పూరించిన




రాయలసీమ తెలుగు ప్రథమ పౌరుడని కొనియాడారు.నరసింహారెడ్డి నల్లమల్ల కొండలు జగన్నాథ ఆలయంలో ఉన్నాడన్న సమాచారంతో సైన్యంతో ముట్టడించి, బంధించి బహిరంగంగా ఉరితీశాని,విప్లవకా రులను భయభ్రాంతులు సృష్టించడానికి కోయల కుంట కోటగుమ్మంలో ఆయనతల వ్రేలాడ దీశా రని అన్నారు.ఆయన 66గ్రామాలకుఅధిపతిగాఉండే వారని,రూపనగుడి, ఉయ్యాలవాడ, ఉప్పలూరు,గుళ్ల దుర్తి,కొత్తకోట గ్రామాల్లో ఆయన నిర్మించిన కోటలు, ఆయన విగ్రహాలు ఇప్పటికి దర్శనమిస్తున్నాయన్నారు. రాయలసీమ గ్రామాల్లో ఆయన కుటుంబ సభ్యులు ఇప్పటికి ఉన్నారని, ఆయన గురించి బురకథల్లో వినేవారని తరాలుమారిన తరగని చరిత్ర ఉయ్యాల వాడ నర్సింహా రెడ్డిదని అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడు,భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలు సంఘాల నాయకులు,వక్తలు ఆయనకు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పులివెంకట నారాయణ రెడ్డి,తాతిరెడ్డి,జనార్దన్ రెడ్డి, నిజాముద్దీన్,వైజాగ్ బాష, ఆనంద్ రెడ్డి, సహదేవ రెడ్డి,జనార్దన్ గౌడ్,మధు రెడ్డి, రాజారెడ్డి, భాస్కర రెడ్డి, ప్రముఖ కవి అబ్దుల్ ఖాదర్ సత్యనారాయణ రెడ్డి(డీలర్)అమరనాధ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి ,సుధాకర రెడ్డి, వెంకట రమణా రెడ్డి చింతపర్తి సర్పంచ్ శేష్ కుమార్ రెడ్డి, సింగిల్ విండో ద్వారకనాద రెడ్డి, చంద్రారెడ్డి, డాబా, భాస్కర రెడ్డి, చింతపర్తి జగన్నాధ రెడ్డి, పురుషోత్తమ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# 26 పోలింగ్ బూతులు పరిశీలన

### పోలింగ్ బూతుల్లో మౌలిక వసతులు కల్పిస్తాం - తహసీల్దార్ మురాషావలి

**సిద్దవటం మేజర్ న్యూస్ :** మండలంలోని 26 పోలింగ్ బూతు కేంద్రాలను పరిశీలించినట్లు తహశీల్దార్ ముర్షావలి తెలిపారు. మండలంలోని లింగంపల్లి, కడపాయపల్లి, టక్కోలు, మాచుపల్లి, మూలపల్లి, సిద్దవటం, జంగాలపల్లి, నేకనాపురం, భాకరాపేట, మిట్టపల్లి, పెద్దపల్లి హరిజనవాడ, ఎస్. రాజంపేట, జ్యోతి, వంతాటిపల్లి తదితర గ్రామాల్లో గురువారం తహసీల్దార్ పోలింగ్ బూతులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్మాట్లాడుతూసిద్దవటం మండలంలో 40 పోలింగ్ బూతులు ఉన్నాయని పోలింగ్ బూతుల్లో ఉన్న వసతులను పరిశీలించామన్నారు.పోలింగ్‌కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. వికలాంగులు, వృద్ధులు ఎన్నికల కేంద్రంలోకి ఎక్కేందుకుర్యాంపులనుఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# నర్సరీలతో నష్టపోతున్నా రైతులు : రైతు ఏవి.రమణ

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** నర్సరీలతో నష్టపోతున్నా రైతులుఏవి.రమణ రైతు. జిల్లాలో నడుస్తున్నటువంటి నర్సరీలు ప్రభుత్వం నుంచి ఎటువంటి పర్మిషన్ లేకుండా ఇష్టానుసారంగా ఏర్పాటు చేసుకొని నడుపుతున్న నర్సరీలతో రైతులనష్టపోతున్నారని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి. రమణ అన్నారు.రైతులు నర్సరీలలో తీసుకొస్తున్న నకిలీ వీత్తనప్ నారు పంట కాపుదశకు వచ్చే సమయానికి పూర్తిస్థాయిలో పంట కాయకపోవడం లేకపోతే మొక్క నశించి పోవడం జరుగుతా ఉందని దాదాపు నెల రోజుల నుంచి రెండు నెలల వరకు రైతు పంటకు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో రైతు నష్టపోతా ఉన్నాడని నర్సరీ వారిదగ్గరనారు కొనుగోలు చేసే సమయంలో రైతుకుఎటువంటిరసీదుపత్రం ఇవ్వకపోవడం వల్లరైతునకిలీవిత్తనప్ నారువల్ల నష్ట పోయిన సమయంలో ప్రశ్నించలేకపోతు న్నాడని కావున ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ పర్మిషన్ లేకుండా నడుపుతు న్నటువంటి నర్సరీలపై చర్యలుతీసుకునిరైతు నష్టపో కుండాచూడాలనికోరారు.మైదుకూరు పట్టణ పరిధిలోని గొల్లపల్లిగ్రామంలోబంతిపూలపంటతో నష్టపోయిన రైతు భూమిరెడ్డి వెంకట శివ పొలాన్ని పరిశీలిస్తున్నరైతుసేవాసమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ. మైదుకూరు పట్టణ నాయకులు శ్రీనివాసులు,రైతులుతదితరులు పాల్గొన్నారు.



# బీసీల అభ్యున్నతికి టిడిపితోనే సాధ్యం

## జయహెూ బీసీ కార్యక్రమం – పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి




**పులివెందుల మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చం నాయుడు ఆదేశానుసారం బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆదేశానుసారం జయహెూ బీసీ కార్యక్రమం కడప జిల్లా, పులివెందుల నియోజక వర్గం నిర్వహించడం జరిగినది, పులివెందుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జయహెూ బీసీ కార్యక్రమంలో మడక చక్రధర్ ప్రసంగిస్తూ తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు సబ్సిడీ కింద ఒక్కో వ్యక్తికి 2 లక్షల రూపాయలు రుణాలు మంజూరు చేసి సబ్సిడీ కింద లక్ష రూపాయలు ఆనాటి గవర్నమెంట్ చెల్లించేది, నిరుపేదలైన బీసీలకు వెహికల్స్ లోన్ కూడా ఇవ్వడం జరిగింది, అలానే చేతివృత్తులు చేసుకునే ప్రతి ప్రతి కార్మికులకు వారి పనిముట్లు ఉచితంగా ఇవ్వడం జరిగింది, రజకులకు వాషింగ్ మిషన్లు, నాయి బ్రాహ్మణులకు డోలు సన్నాయి, చేనేత కార్మికులకు మగ్గాలు రాట్నాలు ఉచితంగా ఇవ్వడం జరిగింది, ఇలా వారి వారి వృత్తులను బట్టి వారికి పనిముట్లు ఇవ్వడం జరిగింది, అలానే బీసీ పిల్లలను విదేశీ విద్య కింద విదేశాలలో ఉచితంగా చదివించడం జరిగింది. బీసీ నాయకులను అత్యున్నత రాజకీయ పదవులు ఇవ్వడం జరిగింది బీసీలకు ఇంతటి గుర్తింపునిచ్చిన తెలుగుదేశం పార్టీని రాబోయే ఎలక్షన్లలో గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరు కుంటూ, జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో బీసీలకు చేసింది ఏమీ లేదని, బీసీలకు కేటాయించిన కార్పొరేషన్ బడ్జెట్ను కూడా సంక్షేమ పథకాలు తీసుకెళ్లాడు, కార్పొరేషన్ పదవులు ఇచ్చి, నిధులు ఇవ్వకుండా, ఆఫీసులో ఇవ్వకుండా, పదవులు ఇచ్చిన ఘనత ఒక జగన్మోహన్ రెడ్డికే చెందు తుంది, ఇలాంటి నాయకులను కచ్చితంగా వచ్చే ఎన్నికలలో ఇంటికి పంపాలి, అదే తెలుగు దేశం అధికారంలో ఉన్నప్పుడు బీసీల కోసం రాష్ట్రం మొత్తం మీద 46 బీసీ గురుకుల పాఠశాలలు కాలేజీలు కేటాయించిన ఘనత ఒక చంద్ర బాబుకే దక్కుతుంది,తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు ప్రత్యేకంగా బీసీ రక్షణచట్టంతెస్తానని చంద్రబాబు నాయుడు హామీ ఇస్తున్నారు. మన బీసీలకు అలానే నిరుపేదలైన ప్రతి ఒక్కరిని ప్యూర్ టు రిచ్ పథకం కింద ప్రతి ఒక్కరినీ ధనికులను చేసే బాధ్యత చంద్రబాబు భుజాన ఎత్తుకున్నారు కావున ప్రతి ఒక్క బీసీ సోదరుడు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి, ఓటు వేపించి,అత్యధికమెజారిటీతో,రాష్ట్రంలో తెలుగు దేశంపార్టీ,జనసేనపార్టీ,ఉమ్మడిఅభ్యర్థులను గెలిపించవని కోరుకుంటూ కార్యక్రమంలో తొగట వీర క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మడక చక్రధర్,బెస్తసాధికారకమిటీరాష్ట్రకన్వీనర్ యాట గిరి రాంప్రసాద్ , షేక్ అమీర్ భాష పులివెందుల లోని బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళిక బద్ధంగా చదివితే డీఎస్సీలో విజయం మీదే

## – డీఎస్సీ అభ్యర్థులకు కుట్టి మెటీరియల్ దోహదపడుతుంది



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** చిత్తూరు కుట్టి కోచింగ్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ పవన్ కుమారి సహకారంతో డియస్సి పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణి చేశారు.స్థానిక శాఖ గ్రంథాలయంలో స్థానిక గ్రంథాలయ అధికారిణి వసంత కుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కుట్టి కోచింగ్ సెంటర్ మ్యాథ్స్ సబ్జెక్టు నిపుణులు రామకృష్ణ,హెచ్.సి మోటివేటర్ రామ్మూర్తి,జనార్దన్ రెడ్డి, విశ్రాంత బ్యాంకు మేనేజర్ తిరుపతి రావు,రెడ్డెప్ప,తులసినాయక్ తదితరులు హాజర య్యారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సేవా దృక్పధంతో తాము పడిన కష్టాలు నేడు యువతకు దూరం చేయాలనే ఆశయంతో ఉచి తంగా మెటీరియల్ అందిస్తున్నట్లు వెల్లడించారు.ఉమ్మడిచిత్తూరు జిల్లా గ్రంథాలయాల సంస్థచైర్ పర్సన్ నైనారు మధుబాలను సంప్రదించి పది గ్రందాలయాల్లో మెటీరియల్స్ అందజేస్తూ డీఎస్సీకి సిద్ధమవుతున్న వారికి తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు.ఈ మెటీయల్ ను చక్కగాచదివిసద్వినియోగంచేసుకోవాలని సూచించారు.హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు సమాజాన్ని తయారు చేసే మార్గదర్శి అవుతారని,కావున అభ్యర్థులు ప్రయత్నం లోపం లేకుండా కష్టపడి ఇష్టంగా చదివితే విజయం సొంతం అవుతుందని తెలిపారు.వసంత కుమారి మాట్లాడుతూ ఉద్యోగ ప్రయత్నాల్లో భాగంగా పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువత స్థానిక శాఖా గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎమ్మెల్సీతోపాటు నారా భువనేశ్వరిని కలిసిన గుత్తికొండ త్యాగరాజు

**మదనపల్లె,మేజర్న్యూస్ :** నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా మదనపల్లె పట్టణానికి విచ్చేసిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరమ్మని గురువారం ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధతోపాటు టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గుత్తికొండ త్యాగరాజు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుని అకారణంగా జైల్లో పెట్టడంతో తీవ్ర ఆవేదనకు గురై రాష్ట్రంలో చాలామంది కార్యకర్తలు తనువు చాలించారు.



దీంతో ఆయన సతీమణి నారా భువనేశ్వరి చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శిం చడానికి నిజంగెలవాలికార్యక్రమాన్ని శ్రీకారం చుట్టింద న్నారు.ఇందులో భాగంగా ఆమె మదనపల్లి నియోజకవర్గంలోబాధ్యతకుటుంబాలను పరామర్శించి టికెఎన్ ఎస్టేటులో బస చేశారు.ఇందులో భాగంగాఆమెనుశాలువాతో ఘనంగా సత్కరించామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తులసీధర్ నాయుడు,మీడియా కో–ఆర్డినేటర్ యర్రబెల్లి వెంకటరమణారెడ్డి,బొగ్గు భాస్కర్,మురళి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను స్వయం ఉపాధి వైపు నడిపించడమే ధ్యేయం

## – రాయల్ యూత్ సొసైటీ,వర్ష ఇండస్ట్రీస్ నిర్వాహకులు వెల్లడి

**మదనపల్లె,మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణంలో వర్ష ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో రాయల్ యూత్ సొసైటీ మరియు రాయల్ యూత్ మహిళా వెల్ఫేర్ సొసైటీ సౌజన్యంతో మహిళలకు ప్రోత్సహకంగా స్కిల్ డెవలప్మెంట్ స్కిల్స్ సెంటరును ప్రారంభించారు. గురువారం స్థానిక తారకరామ థియేటర్ పక్కన ప్రారంభించిన స్కిల్ డెవలప్మెంట్ సెంటరులో మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్,మగ్గం,జూట్ బా,మ్యాట్స్,పేపర్ ప్లేట్ మేకింగ్, కంప్యూటర్ స్కిల్స్ పై శిక్షణ ఇవ్వ దంతో పాటు ఉపాధి అవకా శాలు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయంఉపాధిరంగాల్లో రాణించాలని ఆకాంక్షిం చారు.ఈ సందర్భంగా రేగడి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రాయల్ యూత్ సొసైటీ మరియు రాయల్ యూత్ మహిళా వెల్ఫేర్ సొసైటీల ద్వారా మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారిని స్వయం ఉపాధి రంగాలలో ప్రోత్సహించే విధంగా స్కిల్ డెవల ప్మెంట్ సెంటరులో శిక్షణ ఇవ్వడం జరుగు తుం దని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో వర్షా కంపెనీ పరీదా, సంతోష్ రెడ్డి,డాక్టర్నస్రీన్,శ్రీనాథ్రెడ్డి,రామాంజ నేయులు,




రేగడిప్రసాద్కుమార్,సుంకర రామ చంద్ర,సౌజన్య, గల్నాజ్,రేగడియశ్వంత్కుమార్, స్వరూపా, శ్యామల,శ్రీధర్,వేమనారాయణ,ఓబులేసు, మల్లికార్జున, చందు, బాబు, శ్రీదేవి, సుశీల, లీల, పద్మ, నిర్మల, పార్వతి, ఎం.విపుల, శ్రీభాగ్య, ఈశ్వరమ్మ, సాంబ, సభా, సుల్తానా, చంద్రకళలు పాల్గొన్నారు

# రాయలసీమ టూరిజం, కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం



బహుమతులు అందజేస్తున్న జగన్ మోహన్ రెడ్డి

**దువ్వూరు, మేజర్ న్యూస్:** తొలి స్వాతంత్ర్య సమరయోధుడు రేనాటి సూర్యుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 177వ వర్ధంతిని రాయలసీమ టూరిజం, కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో విజేత విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసినట్లు ఎపి రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.గురువారంఈకార్యక్రమంలోభాగంగా ఆయనను స్మరించుకుంటూ నాగార్జున మహిళ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినిలు వకృత్వ పోటీలలో విజయం సాధించారు. విజేతలకు వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్ క్లబ్ నందుజరిగిన సమావేశంలో ముఖ్యఅధితులుగా ఎపి రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడునారుపల్లెజగన్మోహన్రెడ్డి పాల్గొని బహుమతులు అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రామభూపాల్ రెడ్డి, ఎల్ వి భాస్కర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి రామశేఖర్ రెడ్డి,సభ్యులు బొమ్ము లక్ష్మీ పుల్లారెడ్డి, పాల్గొన్నారు.

# ఆరాధన ఉత్సవాలకు ఆహ్వానం

## లక్ష రూపాయల విరాళం – ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం రెడ్డివారి పల్లి గ్రామం అరుంధతి వాడ నందు ఫిబ్రవరి నెల 27, 28వ తేదీలలో ఓం శ్రీ సచ్చిదానంద సద్గురు శ్రీహరి బాల భక్త మౌనీశ్వర స్వామి దివ్యజ్ఞాన సత్సంగ అధ్యక్షుల వారి 22 వ ఆరాధనోత్సవాలు జరుగుతున్నాయి. గురువారం గ్రామస్థులు స్థానిక వైసీపీ కార్యాలయంలో శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఉప మండలాధ్యక్షులు ధ్వజా రెడ్డిలకు ఆహ్వాన పత్రిక అందజేయగా వారు ఆరాధన ఉత్సవాలకు లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట శివ సాయి, సుదాకర్ రాజు,వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్య సాధన కోసం శ్రమిస్తే ఉజ్వల భవిష్యత్తు

## సిద్దవటం రేంజర్కళావతి – 10వతరగతి విద్యార్థులు వీడ్కోలు సభ

**సిద్దవటం మేజర్న్యూస్ :** విద్యార్థినీ, విద్యార్థులు లక్ష్య సాధన కోసం శ్రమిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సిద్దవటం రేంజర్ కళావతి తెలిపారు. మండలంలోని మాధవరం–1 గ్రామ పంచాయతీ పార్వతీపురంలోని ఎస్.పి.బి.వి.డి. సభా హైస్కూల్ నందు 10 వతరగతి వీడ్కోలు సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిద్దవటం రేంజర్ కళావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఒక గోల్ ఎంచుకుని ఆ గోల్ తన తల్లీ దండ్రులు కు తెలిపి కష్టపడి చదివి ఉన్నంత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అలాగే పాఠశాల పూర్వ విద్యార్థులుఎం.ఎల్.వెంకట సుబ్బయ్య 3 వేల 116 రూపాయలు, తిరువీధుల పెంచలయ్య 10 వేల 116 రూపాయలు, యు. హరిప్రసాద్ విద్యార్థులకు విద్యా సమాగ్రి పెన్నులు, పరీక్ష అట్ట, ఫైల్స్ జామెంటరీ బాక్స్ లు ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనలంద కరెస్పాండెంట్ బి. వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ ఎం.డి మధుసూదన్ శాలువాలు కప్పి అందరిని సన్మానించారు. ఈ సమావేశంలో పాఠశాల కమిటీ అధ్యక్షులు ఎం.డీ.ప్రసాద్,కమిటీ సభ్యులు పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మదనపల్లి డిఎస్పీగా ప్రసాద్ రెడ్డి



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** మదనపల్లి కొత్త డీఎస్పీగా ప్రసాద్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మదనపల్లి డిఎస్పీగా పని చేస్తున్న కేసప్ప అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొంది బదిలీపై జిల్లా హెడ్ క్వార్టర్ కు వెళ్లారు. ఆయన స్థానంలో అనంతపురం అర్బన్ డిఎస్పీగా పని చేస్తున్న ప్రసాద్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిఎస్పి ప్రసాద్ రెడ్డి ని స్థానికంగా ఉన్న ఎస్ఐలు సిఐలు సాదరంగా కలిసి పళ్ళు పుష్పగుచ్చాలను అందజేశారు. అనంతరం పోలీస్ సబ్ డివిజన్లోని సిఐలు ఎస్ఐలతో డిఎస్పీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నేరాల నియంత్రణకు పోలీసులు ప్రత్యేక చూపాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై నిఘాపించి కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీల మధ్య గొడవలు తలెత్తిఅల్లర్లుజరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. సమస్యాత్మకమైన గ్రామాలను గుర్తించి అల్లర్లు జరగకుండాచూడాలన్నారు.




# విలేఖరులు కావలెను

**17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.**

**కడప జిల్లా**

**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం, టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు రూరల్,
మైలవరం, పెద్దముడియం
**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్
**మైదుకూరు నియోజకవర్గంలో**
ఖాజీపేట, బి మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్
**పులివెందుల నియోజకవర్గంలో**
సింహాద్రిపురం

**అన్నమయ్య జిల్లా**

**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ, కలకడ, పీలేరు రూరల్, వాయల్పాడు
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి,
ఓబులవారిపల్లి, పెనగలూరు
**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైం,
రామసముద్రం
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,తంబళ్లపల్లె, పెద్దమండెం,
కురుబలకోట

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్

**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

**సెల్ :**
80740 10854
98854 04140
76720 42522


# జర్నలిస్టులపై దాడి చేసిన వారిని వెంటనే చర్యలు తీసుకోవాలి





**కడప, మేజర్‌న్యూస్ :** ఏపీ రాష్ట్రం లోని జర్నలిస్టులపై వరుస దాడులతో భయభ్రాంతులు చేస్తున్నారు ఇటీవల రాప్తాడు లో జరిగిన వైసిపి సిద్ధం బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కృష్ణ పై దాడి మరవక ముందే కర్నూలు జిల్లాలోని ఈనాడు ఆఫీసుపై దాడి చేశారు రాష్ట్రంలో జర్నలిస్టులును రాజకీయ పార్టీలకు అంటగట్టి దాడి చేస్తున్నారు జర్నలిస్టులకు ఉన్న హక్కులను హరించి వేస్తున్నారు జర్నలిస్టులపై కేసులు పెట్టి వేధిస్తున్నారు , మహారాష్ట్ర , చతిస్గడ్ రాష్ట్రంలో జర్నలిస్టులపైదాడిచేసే వారిని కఠినంగా శిక్షించేలా అసెంబ్లీలో జీవో ను తీసుకొచ్చారు అదేవిధంగా ఏపీ రాష్ట్రంలో కూడా జర్నలిస్టులపై దాడి చేసే వారికి కఠినంగా శిక్షించేలా జీవోను రూపొందించాలని కోరారు రాష్ట్రంలో ఉండే జర్నలిస్టులపై వరుస దాడులను నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలోగురువారం'చలో అనంతపురం' కార్యక్రమంలో భాగంగా ఏపీయూ డబ్ల్యూజే కడప జిల్లా అధ్యక్షుడురామసుబ్బారెడ్డిఆధ్వర్యంలో కడప జిల్లాకు చెందిన జర్నలిస్టులు అనంతపురానికి తరలివెళ్లి నిరసన తెలియజేశారు అనంతరం అనంతపురం జిల్లా ఎస్పీ అన్బురాజన్ ను కలిసి జర్నలిస్ట్ పైదాడిచేసినవారిని వెంటనే అరెస్ట్ చేసి పునరావృతంకాకుండాకఠిన చర్యలు తీసుకోవాల్సిందిగాకోరారు ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజే రాష్ట్రఅధ్యక్షుడుఐ వి సుబ్బారావు , ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి చందు జనార్ధన్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్రకార్యదర్శి రామసుబ్బారెడ్డి, ఏపీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి ,సాయంకాలం ఎడిటర్ వెంకటరెడ్డి,సూర్యబ్యూరోమొహిద్దిన్,స్టాఫ్ రిపోర్టర్లు వీడియోగ్రాఫర్లుపాల్గొన్నారు,అనంతరం అనంతపురంజిల్లాఎస్పీఅన్బురాజన్‌కుకడప ఏపీయు డబ్ల్యూజేఆధ్వర్యంలోవినతిపత్రం ఇవ్వడం జరిగింది

# విద్యార్థుల్లో అభ్యసనను పెంపొందించుకొనుటకు లిప్ పద్ధతి



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో అభ్యసన పెంపొందించుకొనుటకు లిప్ ద్వారా రీడింగ్, రైటింగ్ స్కిల్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఉపాధ్యాయులు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఈ కార్యక్రమాన్ని అభివృద్ధి చేయాలని రాయచోటి డైట్ ప్రిన్సిపల్ రామకృష్ణ ఉపాధ్యాయులకు సూచించారు.గురువారం మండలంలోని దిన్నేపాడు,పర్వత రెడ్డి గారి పల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో వెనుకబడిన విద్యార్థులు చదవడం,రాయడం అభివృద్ధి చేయాలని వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రధానంగా విద్యార్థుల్లో అభ్యసన పెంపొందించాలన్నారు.లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.స్కిల్‌పైవిద్యార్థులకుఅవగాహనకల్పించాలన్నారు.కార్యక్రమంలో డైట్అధ్యాపకులురాజేంద్రప్రసాద్,ఎంఈవోలుఒకటి,రెండుచక్రినాయక్, వెంకటసుబ్బయ్యప్రధానోపాధ్యాయుడుఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.


సూర్య

పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు

8074010854,9885404140

ఈ నెంబర్లకు సంప్రదించండి


# 6వ వార్డులో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

## వైసీపీ పథకాల పట్ల ప్రజలు విశ్వాసం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు శాసనసభ వైసీపీఅభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గత వారం రోజుల నుండి వార్డుల వారీగా ముమ్మరప్రచారం నిర్వహిస్తున్న విషయం పాఠకులకు విధితమే. ఈ క్రమంలో గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో వార్డు కౌన్సిలర్ జయంతి, మున్సిపల్ ఛైర్మన్ భీముని పల్లె లక్ష్మీదేవి నాగరాజు ఆధ్వర్యంలో ఆరో వార్డులో ముమ్మర ప్రచారం నిర్వహించారు.ఉదయం7:15కేప్రచారం ప్రారంభమైంది. ఎమ్మె ల్యేరాచమల్లుకిఆరో వార్డు వైఎస్ ఆర్సిపి శ్రేణులుఘనస్వాగతం పలి కారు. రానున్న ఎన్నికలలో ప్రజలంతా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డి ని, సీఎం గా జగన్ మోహన్ రెడ్డి ని తిరిగి గెలిపించాలని ఎమ్మెల్యే, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవారు అధికంగా ఉన్న 6 వ వార్డులో జగన్ సంక్షేమ పాలన, తాను చేసిన అభివృద్ధి, స్థానిక నాయకత్వం వారితో మమేకమైన తీరును చూసి మద్దతు లభిస్తోందని వివరించారు. టిడిపి వారు మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా అర్థరహిత వ్యాఖ్యలు చేస్తూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేని వంట గ్యాస్ ధర, పెట్రోల్, డీజల్ ధరలు తమకు ఆపాదించడం, ప్రజలు భారంగా భావించని ఇంటి పన్ను, చెత్త పన్ను పై విమర్శలు చేయడం సరి కాదన్నారు. తాము నిర్మిస్తున్న ఇళ్లపై ప్రజలకు పూర్తి హక్కు వుంటుందని, టిడిపి వారు ఏ ఒక్కరికైనా ఇళు కాని, ఇంటి స్థలాలు కానీ ఇచ్చారా అని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలోవార్డు ఇన్చార్జి సురేష్ యాదవ్,ఎంఆర్పిఎస్‌నాయకులు సుధాకర్, నరసింహులు, బత్తల సుబ్బరాయుడు, డేవిడ్, పవన్ వెంకట రమణ,ఆనంద్ పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వానికి మద్దతుగా




**పులివెందుల మేజర్‌న్యూస్ :** వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా బిజెపి ప్రజా పోరు కడప జిల్లా పులివెందుల లో పార్నపల్లె బస్టాండ్, పాత బస్టాండ్ బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ దగ్గర ఈరోజు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా పోరు జిల్లా కన్వీనర్‌సింగారెడ్డిరామచంద్రారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు వంగలశశిభూషణ్ రెడ్డి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పులివెందుల తెర మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో కన్వీనర్ మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ మోడీ సుపరిపా లనతో దేశం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తోందని ప్రపంచమంతా మోదీ నాయకత్వాన్ని కీర్తిస్తుందని తప్పనిసరిగా భవిష్యత్తులో భారత్ ఆర్థికంగా మూడో స్థానంలోకి చేరి ప్రపంచ పటంలో భారతదేశ అత్యున్నత స్థానాన్ని ఆక్రమించబోతుందని తెలిపారు అలాగే 500 ఏళ్ల నాటి అయోధ్య రామాలయ కలను మోదీ గారు సాకారం చేయటం జరిగిందని చెప్పేసి తెలియజేయడం జరిగింది రక్షణ రంగంలో భారతదేశం ఈరోజు అగ్రగామి నిలవడంలో మోదీ కృషి ఎనలేనిదని తెలిపారు..

# యువ రైతూను చంపిన మోడీ ప్రభుత్వనీ బర్తరఫ్ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బి మనోహర్

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** మోడీ ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా నిన్నపంజాబ్ – హర్యానా సరిహద్దులో ఖనౌరి వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతన్నలపై కాల్పులు జరిపి శశిధరన్ అనే యువ రైతుని చంపిన మోడీ ప్రభుత్వ బర్తరఫ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మనోహర్ స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పంజాబ్ హర్యానా సరిహద్దులలో ఖనౌరి వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై కాల్పులు దుర్మార్గమని తెలిపారు. అన్నం పెట్టే రైతన్నలను చంపడం చాలా ఘోరమని తెలిపారు. హర్యానా ప్రభుత్వం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళనలు చేస్తే ఢిల్లీకి రాకుండా ముళ్లకంచెలు, దిమ్మెలు కట్టి, గుంతలు తవ్వి, అడ్డుకోవడం చాలా దారుణమని తెలిపారు. చనిపోయిన రైతు కుటుంబానికి సంతాపం తెలుపుతూ ఆ కుటుంబాన్ని ఆదుకొని హర్యానా ప్రభుత్వాన్ని బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యకర్తలు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఎసుదాస్ దాసరి.విజయ్ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# షర్మిల అరెస్ట్ హేయమైన చర్య

## పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి



**చెన్నూరు మేజర్ న్యూస్:** మెగా డీఎస్సీ ప్రకటించాలని సచివాలయానికి బయలుదేరిన ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలను అరెస్టు చేయడం హేయమైన చర్య అని కమలాపురం నియోజవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.గురువారం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకొని నాయకులను నిర్భందిస్తోందన్నారు.ఒక ప్రక్క ముఖ్యమంత్రి మళ్ళీ 175 సీట్లతో గెలుస్తాంఅంటూనే మరో ప్రక్క ఓటమి భయంతో ప్రతి పక్షాలను నాయకులను అక్రమ కేసులతో భయ భ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారన్నారు.వైసీపీ పూర్తిచేయనిహామీలనుప్రశ్నిస్తేఅరెస్ట్‌చేసి నిర్బంధి స్తారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలికే ఇలాంటి పరిస్థితి ఉంటే ఇక సామాన్యుడి పరిస్థితి ఏంటి? ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా? లేక రాచరికపు పాలనలో ఉన్నామా? అని ఆయన మండిపడ్డారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి నిరుద్యోగులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# నారా భువనేశ్వరిని కలిసిన టీడీపీ నాయకులు డ్యాన్స్ రెడ్డెప్ప

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని బుధవారం రాత్రి మదనపల్లెలో టీడీపీ సీనియర్ నేత డ్యాన్స్ రెడ్డెప్ప మర్యాదపూర్వకంగా కలిసి ఘనస్వాగతం పలికారు.నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పర్యటించారు.ముఖ్యంగా చంద్రబాబు అరెస్టు సమయంలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఇందులోభాగంగా మదనపల్లెకు విచ్చేసిన ఆమెను డ్యాన్స్ రెడ్డెప్ప కలిశారు. ఈ నేపథ్యంలో మదనపల్లె తాజా రాజకీయ పరిస్థితులు,టీడీపీ బలోపేతం, ప్రజల నాడి,సానుభూతి,వైసీపీశ్రేణులఅరాచకాలు,నమోదైనకేసులు,పోలీసుల తీరు, తదితర అంశాలపై రెడ్డెప్పను అడిగి తెలుసుకున్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీని గెలిపించి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని భువనేశ్వరిసూచించినట్లుఆయనపేర్కొన్నారు.కాగాపార్టీనిఅధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు డ్యాన్స్ రెడ్డెప్ప స్పష్టం చేశారు.అనంతరం ఆమెకువీడ్కోలుపలికారు.కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

## – ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** స్థానిక బాలికల జూనియర్ కళాశాల 42వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి పేర్కొన్నారు .గురువారం జరిగిన ఈ వేడుకల్లో తొలుత సాంప్రదాయ బద్ధంగ సరస్వతి పూజతో కార్యక్రమం ప్రారంబించి, కళాశాలలో 2022 – 23 విద్యా సంవత్సరంలో నియోజకవర్గ స్థాయిలో 2 ప్రదమ స్థానాలు,జిల్లా స్థాయిలో 2 ప్రథమ స్థానాలు విద్యార్థినులు సాదిం చదం ప్రవేటు, కార్పోరేటు కళాశాలలకు ధీటుగా ఫలితాలు సాదించడం కళాశాలకే గర్వకారణమని ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి పేర్కొన్నారు. అలాగే నియోజక వర్గస్థాయిలో 15 వేల రుపాయలు ఇద్దరికి,జిల్లాస్థాయిలో 50 వేల రూపాయిలు ఇద్దరు విద్యార్థినులు సాదించారని చెప్పారు. నవో దయ, విద్యాలయ సంస్థల ద్వారా 35 మంది విద్యార్థి నులకు,ఒకొక్కరికి 12 వేల రూపాయలు చొప్పున స్కాలర్‌షిప్స్ అందించడం జరిగిందని వివరించారు. మలబార్ గోల్ట్ ద్వారా 20 మందికి స్కాలర్ షిప్స్ అందించడం జరిగిందని,50 మందికి పూర్ బాయ్స్ ఫండ్ అందించడం జరిగిందన్నారు. ఎడ్యుకేషనల్ టూర్ ప్రొటానికల్ టూర్ నిర్వహించడం జరిగిందన్నారు.ఒక్కొక్క విద్యార్థికి జేఈఈ,నీట్ పరీక్షలకు అవసరమైన బుక్స్ 10వేల విలువైనవి అందించామని చెప్పారు. చక్కటి క్రమ శిక్షతో కూడిన భోదన,సౌకర్యాలతో మంచి విద్యను అందిస్తున్నామని తెలిపారు.మఖ్య అతిథి సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ తల్లి, తండ్రి,గురువు సమాజం,విద్యాలయం,దైవం వంటి విషయాలు బోచించారు.అనంతరం దుశ్శాలువతో సురేంద్ర రెడ్డిని ప్రిన్సిపాల్,సిబ్బంది సన్మానిం చారు.మాథ్స్ లెక్చరర్‌మాలతియంపిసి విద్యార్థి నులకు,గంగయ్య, శ్రీదేవి సైన్స్ విద్యార్థినులకు చంద్రకళ నర్సింగ్ విద్యార్థినులకుబహు మతులు అందజేశారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం లో 10 గ్రూపులలో 90 శాతం మర్కులు సాధించిన విద్యార్థినులకు మెడల్స్ అందజేశారు.అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

# పత్రికా స్వేచ్ఛను కాపాడాలి

## జర్నలిస్టులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం ....సీఐటీయూ



సమావేశంలో మాట్లాడుతున్న దాసరి విజయ్

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు నాలుగో స్తంభంగా నిలిచిన జర్నలిస్టుల ప్రాణాలకు రక్షణ కరువైందని మరోసారి రుజువయ్యిందనీ సీఐటీయూ పట్టణ కార్యదర్శి దాసరి.విజయ్ అన్నారు గురువారం స్థానిక ఎన్జీవో కార్యాలయం వద్ద తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసిఎం సాక్షిగా ఒక ఫోటోగ్రాఫర్ పై విచక్షణరహితంగా దాడి చేస్తే జగన్ కు కనపడలేదా అని సూటిగా ప్రశ్నించారు. వ్యవస్థల పై దాడులు చేయడం వారిని భయభ్రాంతులకు గురి చేయడం వైసీపీ అల్లరిమూకలకు అలవాటుగా మారిందని, శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు కూడానిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు .ప్రజాస్వామ్యంలో ప్రశ్నించేహక్కులేదా....?వైసిపి నాయకులు దాడిని ఖండిచాల్సింది పోయి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు.జగన్ మద్యం త్రాగితే విచక్షణకోల్పోతారనడానికిరాప్తాడు సభ నిదర్శనమన్నారు. బలవంతంగా బస్సులు పెట్టి సిఎం సభకు ప్రజలను తరలించారని,రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకురక్షణలేదన్నారు.ఈనాడు ,ఆంధ్రజ్యోతి ల పై దాడులు చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కటినంగా శిక్షించాలన్నారు . ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శేఖర్,నాగన్న పాల్గొన్నారు.

# శ్రీనలవీర గంగాభవాని జాతరను జయప్రదం చేయండి

## – సిటిఎం సర్పంచ్ ఆనంద పార్థసారథి,వెలుగు చంద్ర పిలుపు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె మండలం, సిటియం గ్రామంలో పవిత్ర పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీనలవీర గంగాభవాని అమ్మవారి జాతరను జయప్రదం చేయాల ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ మరియు సిటిఎం గ్రామ పంచాయతీ సర్పంచ్ సగినాల ఆనంద పార్థసారథి,ఎంపీపీ రెడ్డమ్మ వెలుగు చంద్రలు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గురువారం ఆలయంలో ఏర్పాటుచేసినవిలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ శనివారం నుంచి 28వ తేదీ బుధవారం వరకు జాతర వేడుకలు అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ఇందులో భాగంగా 24వ తేదీ మూల విరాట్టుకు పంచా మృతాభిషేకం,25వ తేది సిద్దుల బుక్తి అమ్మవారి ఊరేగింపు,26వ తేది సిళ్ళ రాత్రి తిరణాల అమ్మవారి ఊరేగింపు,27వ తేది పగలు తిరుణాల కల్లిపాటు అమ్మవారి ఊరేగింపు, 28వ తేది దోపు తిరుణాల జరుగు తుందని అదే రోజు నుండి మార్చి మూడవ తేదీ వరకు గొప్ప ఎద్దుల పరష కొనసాగుతుంద న్నారు.ఇందుకోసం పశువులకు కావాల్సిన నీరు,నీడ,రైతులకు ఏర్పాట్లు చేసినట్లుపేర్కొన్నారు.అలాగేగంగాభవాని అమ్మవారి జాతరకు మంత్రి పెద్దిరెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డి, మదనపల్లె వైసీపీ ఇంఛార్జ్ నిస్సార్ అహమ్మద్ లను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. నియోజక వర్గంలోని ప్రజలు జాతరకు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పత్రిక పై దాడి అప్రో స్వమికం చర్య

## టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** పత్రికలపై దాడి అప్రజాస్వామిక చర్య అని జమ్మలమడుగు టిడిపి ఇంఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు ప్రజాస్వామ్యం దిగజారిపోతుందన్నారు వ్యవస్థలు తప్పు చేస్తా ఉంటే ప్రజలకు ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే ప్రభుత్వానికి తెలియజేయడంలో కీలకమైన వ్యవస్థ పత్రికా మరియు మీడియా రంగమన్నారు అలాంటి మీడియా ప్రజాస్వామ్యం కు నాల్గవ స్తంభమన్నారు. మొన్న రాప్తాడు సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై, కర్నూలులో ఈనాడు ప్రాంతీయ కార్యాలయం పై వైఎస్సార్సీపీ కార్యకర్తలు దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. వైఎస్సార్సీపీ అరాచక పాలనలో పాత్రికేయులపై దాడులు అధికమైనాయనిఅరికట్టేందుకుప్రజాస్వామ్యవిధమైన ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నారు. మొన్న అనంతపురం ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ దాడి మరువకముందేనిన్న కర్నూలు ఈనాడు పాంత్రియ కార్యాలయంపైవైఎస్సార్సీపీగూండాలు మూకుమ్మడిగా దాడి చేయడం హేయమని మండిపడ్డారు. మీడియా ప్రతినిధులపై దాడులు చేయడం దారుణమని, దాడులకు పాల్పడిన వారిపై 307 కింద కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కొన్ని మీడియా సంస్థల మీద మీడియా విలేకరుల మీద కక్షసాధింపు ధోరణిగా వ్యవహరిస్తున్నారన్నారు. పార్టీ కార్యకర్తల ను రెచ్చగొడుతున్నారని రానున్న ఎలక్షన్లలో ఇటువంటి దాడులు మరీ ఎక్కువ అవుతాయనివీటన్నిటిని కూడా ప్రజాస్వామ్య వాదులుగా మనమందరము సమష్టిగా ఎదుర్కోని వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

## ఉత్సాహంగా బండలాగుడు పోటీలు



**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలోని పుష్పగిరి రోడ్డులోని గోపవరం గ్రామానికి వెళ్లే దారిలో కాశీపురం వద్ద నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్యామల మాతంగి దేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాని పురస్కరించుకుని గురువారం న్యూ కేటగిరి విభాగం వృషభరాజ్యములచే బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ బండలాగుడు పోటీలు ఉత్సాహంగా అట్టహాసంగా జరిగాయి. పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి 9 ఎద్దుల జతలు పాల్గొన్నాయి. కాగా పోటీల్లో మొదటి స్థానం మార్తల వెంకటసుబ్బారెడ్డి ప్రొద్దుటూరు చెందిన ఎద్దులు,రెండవ స్థానం కుందూరు రాంభూపాల్ రెడ్డి నంద్యాల,మూడు స్థానం మార్తల వెంకటసుబ్బారెడ్డి,నల్గొవ శ్రీనివాసులు రెడ్డి,ఐదవ స్థానం జతిన్ విహాన్ ఎద్లు జతలు కైవసం చేసుకున్నాయి. మొదటి బహుమతి రూ.40 వేలు గోపవరం గ్రామ ప్రజలు అందించారు. రెండవ బహుమతి రూ.30 వేలు వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి,మూడో బహుమతి రూ.20 వేలు బుడ్డాయపల్లి గంగన్న యాదవ్, నాలుగో బహుమతి రూ.10 వేలు చెన్నూరు ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్,ఐదో బహుమతి రూ.5 వేలు ఉప్పరపల్లి మాజీ ఎంపిటిసి శంఖవరం నరసయ్య యాదవ్,ఆరోవ బహుమతి రూ.3,ఏడవబహుమతి2 వేలు స్పందన పాలకేంద్రం యజమాని నరసింహులు యాదవ్, బహుమతులు రాని ఎద్ల జతలకు కన్సోలేషన్ బహుమతులు గోపవరం గ్రామ ప్రజలు ఇచ్చారు. కమిటీ నిర్వాహకులు బండలా గుడు పోటీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్త్ నిర్వహించారు.

## ప్రభుత్వనిబంధనలమేరకు ప్రైవేట్ ఆసుపత్రులను నిర్వహించాలి

### – డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చెన్న కృష్ణ

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ నిబంధనల మేరకే ప్రైవేటు ఆసుపత్రులను, స్కానింగ్ సెంటర్లను నిర్వహించాలని డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చెన్న కృష్ణ తెలిపారు. ", గురువారం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రాజంపేట ప్రాంతంలోని ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యులకు కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశం ్ర నిర్వహించి ఆసుపత్రుల నిర్వహణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా నిబంధనలు విరుద్ధంగా ఆస్పత్రులను నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా ఆసుపత్రిలో స్కానింగ్ సెంటర్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు అలా కాకుండా చట్ట విరుద్ధంగా గర్భిణీ స్త్రీలకు స్కానింగ్లు చేసి ఆడా మగా శిశువుల వివరాలను వెల్లడిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వహణపై వైద్యులకు ఇప్పటికే జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. కలెక్టర్ ఆదేశాలను తూచా తప్పకుండా ప్రతి ఒక్క ప్రైవేటు ఆసుపత్రి వైద్యులు పాటించాలని వివరించారు. అనంతరం డెమో సెక్షన్ అధికారి దేవ సెరోమణి ప్రైవేటు వైద్యులు విధులపట్ల తీసుకోవాల్సిన నియమ నిబంధనలు గర్భస్రావము, విధివిధానాలు స్కానింగ్ సెంటర్స్ నిర్వహిస్తున్న డాక్టర్స్ చేయవల్సిన కార్యక్రమాలు గర్భస్థ స్త్రీ శిశు హత్య నిరోధక చట్టం గురించి ప్రైవేటు వైద్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో డెమో అధికారి హెల్త్ ఎడ్యుకేటర్ దేవసేరోమణి, జిల్లా మలేరియా అధికారి వేణు గోపాల్ ,జిల్లా డెమో అధికారి కరిముల్లా, ఎపిడిమాలో జిస్ట్ ఉప్పు సిద్ధరామయ్య, పిల్లి పిచ్చయ్య,ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటేసి రైతుకు తీవ్ర అస్వస్థత



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** పాముకాటేసి ఓ రైతు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ములకలచెరువు మండలంలో గురువారం మధ్యాహ్నం జరిగిన ఘటనపై బాధితుని కుటుంబీకులకథనంమేరకు వివరాలు.. మండలంలోని బురకాయలకోట పంచాయతీ, బలకవారిపల్లెకు చెందిన రైతు బి.ఎరుకలరెడ్డి (56) తన వ్యవసాయ పొలంలో పనులు చేస్తుండగా విష సర్పం కాలిపై కాటేసింది. దీంతో తీవ్ర అస్వస్థతకు గురైన రైతును గమనించిన కుటుంబీకులు వెంటనే మదనపల్లి జిల్లాఆస్పత్రికితరలించివైద్యం అందించారు. ఆరోగ్యం కుదుటపడక పోవడంతో మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి తిరుపతి రుయాకు తీసుకెళ్లారు.

## డాక్టర్ డి. యల్ రవీంద్రారెడ్డి పెళ్లి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కోటయ్యగారి గురు మోహన్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గంలోని ఖాజీపేట దగ్గరలోని పునిత లారెన్స్ వృద్ధాశ్రమములో మాజీ మంత్రి డాక్టర్ డి. యల్ రవీంద్రారెడ్డి సుభద్రమ్మల పెళ్లిరోజు సందర్భంగా తిప్పిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన డి.యల్ యువసేన సభ్యుడు కోటయ్యగారి గురు మోహన్ నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.యల్ యువసేన సభ్యుడు నొస్సమ్ సురేష్, నేస్తం సేవా సంస్థ సభ్యుడు కోగటం కొండారెడ్డి, చెన్నకేశవ రెడ్డి, గోగుల నరసింహ లు పాల్గొన్నారు.

## రాజంపేట నుండి చలో అనంతపురం ధర్నా కార్యక్రమానికి తరలి వెళ్లిన పాత్రికేయులు



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** జర్నలిస్టులపై దాడులకు నిరసనగా చేపట్టిన చలో అనంతపురం కార్యక్రమానికి గురువారం రాజంపేట ప్రాంతంలోని జర్నలిస్టులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా క జర్నలిస్టులం దరూ రాజంపేట ఆర్ అండ్ బి అతిథి గృహం వద్దకు చేరుకొని అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో అనంతపురంకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కూడా ఒక పత్రిక అధినేతగా ఉంటూ జర్నలిస్టులపై దాడులు చేయించడం దారుణమ న్నారు. జర్నలిస్టులపై జరిగిన దాడులను రాజంపేట జర్నలిస్టులందరూ ముక్తకంఠంతో ఖండిస్తున్నామని తెలిపారు. జర్నలిస్టులకు న్యాయం జరిగేంత వరకు పెద్ద ఎత్తున పోరాటాలు సాగిస్తామనిఅన్నారు ఈ కార్యక్రమం లో మధుసూదన్ (నేటిదినపత్రిక సూర్య )బాస్కర్ (విశాలాంధ్ర )అశోక్ రెడ్డీ (లోకల్ న్యూస్ )ఈశ్వరయ్య (ఏ బి యన్ ), కళ్యాణ్ (ఆంధ్ర జ్యోతి )సుబ్బ నరసింహులు (అన్నమయ్య మంత్లీ )పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు

## విజయవాడలో వేలూరు అరెస్ట్..



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లోని వైయస్ జగన్ ప్రభుత్వం మెగా డీఎస్సీ విడుదల చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నీ ధర్నాలో పాల్గొనేందుకు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి వే లూరు శ్రీనివాస్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. గురువారం జరిగిన ఈ సంఘటనలో ఆయనతోపాటు ఆయనతోపాటు పులివెందుల పట్టణ అధ్యక్షుడు అంబకపల్లి శ్రీకాంత్ ను కూడా విజయవాడ పోలీసులు అరెస్టుచేశారు. ప్రజల కోసం ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడం చాలా దారుణమైన విషయమని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. ప్రజా సమస్యల కోసం శాంతియుతంగా ధర్నా నిర్వహించడం కూడా ఆంధ్రప్రదేశ్లో నీ జగన్ ప్రభుత్వానికి చట్ట వ్యతిరేకమవడం చాలా దారుణమైన విషయం అన్నారు. ప్రజల కోసం పోరాడుతుంటే పోలీసులు అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి వైఎస్ షర్మిల వచ్చిన నాటి నుంచి వైయస్ జగన్ కు ఓటమి భయం పట్టుకుందని అందుకే ఇలా చేస్తున్నారని పేర్కొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమానికి సర్వం సిద్ధం

**నందలూరు (మేజర్‌న్యూస్) :** మండలంలో మార్చి నెల 3 వ తేదీన నిర్వహించబోయే పల్స్ పోలియో కార్యక్రమానికి అవసరమైన ఓరల్ పోలియో వ్యాక్సిన్, ఐస్ ప్యాక్స్, వ్యాక్సిన్ క్యారియర్లు, పోలియో చుక్కలు వేసే సిబ్బంది సర్వం సిద్ధం అని మండల వైద్యాధికారి డాక్టర్ శరత్ కమల్ అన్నారు. గురువారం ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పోలియో చుక్కల సామాగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 4800 మంది ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయుటకు 48 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. కావున మండల ప్రజలు తమ ఐదు సంవత్సరాల లోపు పిల్లలు అందరికీ పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత మండలం గా తీర్చిదిద్దాలని కోరారు. మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి గడికోట ఉషారాణి, ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, స్వచ్ఛంద సంస్థల వారు సహకరించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన నిలిచినందుకు తనపై తప్పుడు కేసులు

### – ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రజల పక్షాన నిలిచినందుకు తనపై టిడిపి వారు తప్పుడు కేసులు బనాయించారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ తాను బుధవారం విజయవాడలో ఓ కేసు విషయమై కోర్టు కు హాజరైనట్లు తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో మున్సిపల్అనుమతిలేకుండాపాతబస్టాండ్షెల్టర్నుమాజీఎమ్మెల్యే వరద రాజులరెడ్డితొలగిస్తేతనపైఅక్రమకేసు నమోదు చేశారని వివరించారు. తనతో పాటుతనఅన్నకిరణ్‌కుమార్ రెడ్డి పై అక్రమ కేసులు, తన సతీమణి రాచమల్లు రమాదేవి పై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేశారని గుర్తు చేశారు. కానీ వైసీపీ హయాంలో ఏనాడూ తప్పుడు కేసులు నమోదు చేయలేదని వివరించారు.



## ముఫ్త్ బిజిలి యోజన పతకాన్ని వినియోగించుకోండి

**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** దేశంలో కోటి కుటుంబాలకు ప్రతి నెల 300 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రధానమంత్రి సూర్య ఘర్ ( ముఫ్త్ బిజిలి యోజన పథకం ) 75,000 కోట్ల ఖర్చుతో ప్రారంభించినట్లు ఎక్స్‌లో ట్విట్ ద్వారా ప్రధాన నరేంద్ర మోడీ తెలిపారు. సుస్థిర అభివృద్ధి ప్రజల శ్రేయస్సు కోసం పీఎం సూర్యగ్రహ ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించినట్లు మోడీ తెలిపారని, దీని ద్వారా కుటుంబాలకు విద్యుత్ భారం తగ్గుతుందని, ఈ స్కీం ద్వారా ఒక్క కిలోవాటుకు 30 వేల సబ్సిడీ కేంద్రం ఇస్తుందని,రెండు కిలో వాట్ల వరకు మాత్రమే ఈ ఆఫర్ ఉంటుందని సామర్థ్యం రెండు కిలోవాట్లకు మించితే అప్పుడు కిలోవాటుకు 18 వేలు సబ్సిడీ మాత్రమే ఉంటుందన్నారు ట్విట్ ద్వారా తెలిపారని, మొదటి రెండు కిలో వాట్లకు కలిపి సబ్సిడీ, ఆ తర్వాతకిలో వాటుకు 18 వేల సబ్సిడీ కలిపి మొత్తం మూడు కిలోమీటర్లకు 78 వేల సబ్సిడీ ఉంటుందని, మూడు కిలో వాట్లకు మించితే సబ్సిడీ ఉండదని గరిష్ట సబ్సిడీ పరిమితి 78,000గా కేంద్రం నిర్ణయించిందని, ఐదు కిలోవాట్ల సమాజంతో ప్లాంట్ ఏర్పాటు చేసుకున్న సబ్సిడీ మూడు కిలోమీటర్లు మాత్రమే లభిస్తుందని, ఆసక్తి గలవారు ఎర్రగుంట్ల చిలంకూర్ లోని



కామన్ సర్వీస్ సెంటర్ (రిజ్ఇంటర్ నెట్, సిఎస్సి) నీ సంప్రదించి మీ వివరాలు రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా ప్రధాని మోడీ చేసిన ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకో వాలని మీకు దగ్గర్లో ఉన్న కామన్ సర్వీస్ సెంటర్‌ల ద్వారా రిజిస్టర్ చేయించుకోవాలని, మరిన్ని వివరాలకు రిజ్ ఇంటర్ నెట్ సి యస్ సి సెంటర్ ఆపరేటర్ షరీఫ్(9160885096) తెలిపారు.

# భూ కబ్జాదారుల నుండి చెరువులను కాపాడండి : ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం విడనాడాలి



## ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కే శ్రీనివాసులు డిమాండ్..

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని భాకరాపేట చెరువును ఆక్రమించి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా దిమ్మెల ఫ్యాక్టరీ నడుపుతున్న యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అలాగే భూకబ్జాదారుల నుండి చెరువులను కాపాడాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కే శ్రీనివాసులు డిమాండ్ చేశారు.గురువారం స్థానిక సుందరయ్య భవనం నందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కే శ్రీనివాసులు మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో విచ్చలవిడిగా భూకబ్జాదారులు చెరువులను మోరీలను వాగులను సైతం లెక్కచేయకుండా ఆక్రమించుకొని ఇండ్లు నిర్మాణాలను చేపడుతున్నారని వారి పైన రెవిన్యూ అధికారులు ఇరిగేషన్ అధికా రులు మున్సిపాలిటీ అధికా రులు చర్యలు తీసుకోకపో వడం దారు ణం అన్నారు ప్రభుత్వ స్థలాలను ఆక్రమిం చుకొని ఎలాంటి అనుమతులు లేకుండా ఇటికలు ఫ్యాక్టరీ సిమెంట్ దిమ్మెలు ఫ్యాక్టరీలను నడుపు తున్న యాజ మాన్యంపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు అలాగే ఐలమ్మ కాలనీ చెరువును కబ్జా కాకుండా కబ్జాదారుల నుండి ఆ స్థలాన్ని కాపాడి చుట్టూ ఫినిషింగ్ వేసి చెరువును కాపాడాలని వారు కోరారు కబ్జాదారులు చెరువులు ఆక్రమించడం వల్ల నీటిని నిలువ చేసుకోవడానికి లేకుండా పోయింద న్నారు దానివలన రైతులకు ఇబ్బంది కలుగుతున్నది కాబట్టి బద్వేల్ పట్టణంలో భూ కబ్జాదారులు రోజురోజుకు మితిమీరు పోయి కోట్లాది రూపాయలు విలువచేసే ప్రభుత్వ స్థలాలను ఎక్కడ కనబడితే అక్కడ ఆక్రమించుకొని కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్న రెవెన్యూ అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదన్నారు భూ కబ్జాదారుల పైన చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణం అన్నారు అలాగే ఇటుక బట్టీలు సిమెంట్ దిమ్మెల ఫ్యాక్టరీలో ఊరిలో ఉండడం వలన ప్రజలకు అనేక రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు కాబట్టి ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుపుతున్నటువంటి వారిపైన క్రిమినల్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు ఇటుక బట్టీలు సిమెంట్ దిమ్మెల ఫ్యాక్టరీలు ఊరికి ఐదు కిలోమీటర్ల దూరంలో ప్రభుత్వ అనుమతులతో ఏర్పాటు చేసుకునే విధంగా వారికి అవకాశం కల్పించాలన్నారు ఇప్పటికైనా పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని చెరువులను మోరీలను ఆక్రమించిన వారిపైన తక్షణమే రెవెన్యూ అధికారులు వఇ రిగేసిన అధికారులు మున్సిపాలిటీ అధికారులు స్పందించి వారిపైన కేసులు నమోదు చేయాలని వారు తెలిపారు లేనిపక్షంలో సోమవారం ఇరిగేషన్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం చేపడుతున్నామని వారు తెలిపారు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ గంగనపల్లి నాగార్జున బద్వేల్ రూరల్ కార్యదర్శి బాల గురయ్యా పట్టణ నాయకులు ఆంజనేయులు ముస్తఫా కెవిపిఎస్ నాయకులు రాయప్ప మహిళా సంఘం నాయకురాలు మోక్షమ్మ బాలమ్మ కైరున్ బి ఆవాజ్ నాయకులు బాబయ్య వడ్డెర సంఘం నాయకులు గంప సుబ్బరాయుడు పాల్గొన్నారు

# ఏపీ ఎండీసీ ఎండి వెంకటరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** గురువారం రైల్వే కోడూరు శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు విజయవాడ ఏపిఎండీసీ హెడ్ ఆఫీస్ నందు ఎండి వెంకటరెడ్డి తో మంగంపేట గ్రామ ప్రజల ఎంప్లాయిమెంట్ సమస్యల మీద ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు మంగంపేట సమస్యలు గురించి కలిసారు.హరిజనవాడ, అరుంధతీవాడ, కాపుపల్లి, అగ్రహారం గ్రామాల సమస్యల మీద చర్చించి అభివృద్ధి విషయంలో , గ్రామాల విషయం చర్చించారు. గ్రామాలకు సంభందించిన మరికొంత మంది వికలాంగుల ద్విచక్ర వాహనాలు మరికొంత మంది ఆర్.ఆర్ -1 , 1028 ఇళ్లకు సంభందించిన పొజిషన్ సర్టిఫికేట్ , పెండింగ్ లో ఉన్న పెన్షన్లు, అగ్రహార గ్రామం తరలింపు కొసం భూసేకరణ చేసి వారికి రావలసిన బెన్ఫిట్ అమౌంట్ త్వరగా మంజూరు చేయాలని ఎం డి దృష్టికి ప్రభుత్వ విప్ కొరముట్లశ్రీనివాసులు తీసుకెళ్లారు. ఈ కార్యక్ర మంలో గుంతకల్లు రైల్వే బోర్డు మెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పెన్నా నగర్‌లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** రూరల్ మండలం సోమల వారి పల్లె పంచాయతీ పెన్నా నగర్ 13 వార్డ్ లో గురువారం సాయంత్రం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను టిడిపి ఇంచార్జ్ జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి సతీమణి మౌనిక అక్క హరిత ప్రజల కు ఇంటి ఇంటి కి వెళ్లి ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జాబివుల్లా,22 వార్డ్ కౌన్సిలర్ మహమ్మద్ గౌస్, కమలాపురం మజీద్, పొద్దుటూరు రూలర్ మండలం ఉపాధ్యక్షులు షరీఫ్ ,యుసుప్ బాషా,సురేష్, హసీఫ్, శంకర్, వలి, శామీర్, జాఫర్, ఇబ్రహీం, దస్తగిరి, రూరల్ మండలం ఉపాధ్య క్షుడు షరీఫ్ కవి , ప్రొద్దుటూరు రూలర్ మండల కన్వీనర్ బొడెల బాబుల్ రెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి ,రాష్ట్రా బిసి సెల్ కార్య దర్శి శ్రీనివాస్ యాదవ్ ,టియన్ టి యు సి పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు , 37 వార్డ్ పొట్టిపాటి గంగాధర్ పొద్దుటూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర, ద్వారకానగర్ కిట్టు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్ ,40 పటాన్ కాలేజ్ ఛత్రిగడ్డ భాష,అంగడి శ్రీని వాసుల రెడ్డి, పట్టణ వాణిజ్య విభాగ అధ్యక్షుడు మిట్ట బాలచరణ్ కుమార్, నంగునూరు పల్లె రామకృష్ణ, ఆచార్ల కాలనీ వీర ప్రతాపరెడ్డి,బండారు గురప్ప,చౌటపల్లి శివ నర్సింహులు,33 వార్డ్ ఉస్మాన్ , టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భారత దేశ స్వాతంత్ర్య సమరయోధులను ప్రతి పౌరుడు గుర్తుపెట్టు కోవాలి

## ఏపీ టూరిజం శాఖ రాష్ట్ర డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి

**కలసపాడు మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కలసపాడు మండలం సరిహద్దు ప్రాంతంలో నరవ గ్రామ సమీపంలో వైఎస్ఆర్ కడప జిల్లా సమీపంలోని సరిహద్దు ప్రాంతంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నదియాడి తిరిగిన కొండపైన స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి భారత జాతి కోసం అమరత్వం చెందిన రోజు ఫిబ్రవరి 22 తేదీ సందర్భముగా స్వాతంత్ర సమర యోధుడైన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవలు మరువలేనివి ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ రాష్ట్ర డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అనంతరం మానవజాతి యావత్తు ఆయనను స్మరించుకునే రోజుగా ఈ రోజు ను గుర్తించి గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం జండా ఎగరవేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏపీ టూరిజం శాఖ రాష్ట్ర డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి పోరుమామిల్లా లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ ఇలాంటి పెద్దలను ప్రతి ఒక్కరూ గుర్తుంచు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అలాగే వారందరూ కూడా ప్రాణ త్యాగం చేయబట్టి ఈరోజు మనం భారత దేశంలో అన్ని రకాల సేవలను పనులను ఆనందంగా చేసుకుంటు న్నామన్నారు .ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కమిటీ సభ్యులు గుర్రంకొండ నరసింహులు, బిఎస్ నారాయణరెడ్డి వెంకట్రామిరెడ్డి, కాశీశ్వరావు , రాజేశ్వర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రారంభమైన రంగనాథ స్వామి ఉత్సవాలు



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణంలో వెలసినటువంటి శ్రీ రంగనాథ స్వామి ఉత్సవ కార్యక్రమాలు గురువారం అంకురార్పణ కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవాదాయ శాఖ అధికారి రమణ, మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానాల చైర్మన్ సుధీకర్ రెడ్డి మరియు ఆలయ ప్రధాన అర్చకులు రాజేష్ శర్మ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులు పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా సంప్రదాయబద్ధంగా అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించగా అనంతరం ఉదయం సూర్యప్రభ వాహనంపై మరియు సాయంకాలం చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించే స్వామివారి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేసి దేవదేవుని కృపకు పాత్రులు కాగలరని చైర్మన్ సుదీకర్ రెడ్డి పిలుపునిచ్చారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది పట్టాభి రామయ్య భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కొంతమంది వ్యక్తు లు ఎలక్షన్ లో ఓటు హక్కు కల్పిస్తామని ఫోటోలు తీసుకు నిరూల్స్ కు వ్యతిరేకంగా నమోదు చేయడం జరుగు తుందని అలా చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటా తాసిల్దార్ జ్ఞానేశ్వరి హె చ్చరించారు ఓటర్ లిస్టులో ఏవైనా సరే సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని తక్షణమే పరిష్కరిస్తామని ఆమె తెలియజేశారు బూత్ లెవెల్ ఆఫీసర్లు కూడా అప్రమత్తంగా ఉండాలని డబల్ ఎంట్రీలు వివాహమై గ్రామాలలో లేనివారు చనిపోయిన వారు సంబంధిత వ్యక్తుల ను ఓటర్ లిస్ట్ నుంచి తొలగించాలని బిఎల్ఓ లనుఆదేశించారు జరగబోయే ఎన్నికలను సాధారణ వాతావరణంలో శాంతియుతంగా జరపడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో రెవెన్యూఇన్స్పెక్టర్ శేషం రాజు రెవెన్యూ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# వివాహ వేడుకల్లో వైకాపా నాయకులు



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో గురువారం జరిగినటువంటి వివాహ వేడుకల్లో పులివెందుల వైకాపా నాయకులు పాల్గొని వధూవరులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల వెంకటాపురం కాలనీలో గల ఏఎంఏ ఫంక్షన్ హాల్ నందు శిల్పారామం ఫంక్షన్ హాల్ నుండి జరిగినటువంటి వివాహ వేడుకలకు మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మరియు సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి కౌన్సిలర్ కోడి రమణ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని వధూవరులకు వివాహ శుభాకాంక్షలుతెలియజేసి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో నూతన వధూవరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నారా భువనేశ్వరిని కలవడం ఆనందదాయకం

**– టిడిపి కౌన్సిలర్ తులసి రామకృష్ణ హర్షం**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా మదనపల్లెకు విచ్చేసిన టిడిపి జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని మర్యాద పూర్వకంగా కలవడం ఆనందంగా ఉందని మదనపల్లె మున్సిపాలిటీ ఏకైక టిడిపి కౌన్సిలర్ తులసి,సీనియర్ టిడిపి నాయకులు రామకృష్ణలు పేర్కొన్నారు.చంద్రబాబునాయుడుఅక్రమఅరెస్టుతో ఆవేదన చెంది రాష్ట్ర వ్యాప్తంగా మరణించిన కుటుంబాలకు పరామర్శించడానికి నిజం గెల వాలికార్యక్రమానికినారాభువనేశ్వరిశ్రీకారంచుట్టారన్నారు.ఈ నేప థ్యంలో గురువారం మదనపల్లెకు విచ్చేసిన ఆమెకు పుష్పగుచ్ఛం అంద జేసి, శాలువాతో తులసి రామకృష్ణ దంపతులు ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా భువనేశ్వరి తమను ఆప్యా యంగాపలకరించారన్నారు.వచ్చేటిడిపి–జనసేనఉమ్మడిఅభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.వారితోపాటుటిడిపిబీసీసెల్‌రాజంపేటపార్ల మెం ట్ అధ్యక్షులుపి.సురేంద్రయాదవ్‌నారాభువనేశ్వరినికలిసినవారిలో ఉన్నారు.

# ఆధైర్యపడవద్దు నేనున్న- సాయినాథ్ శర్మ

**సాయినాథ్ శర్మకు కృతజ్ఞతలు – మొయిళ్ళ చెరువు గ్రామ ప్రజలు**



పిల్లలను చదివిస్తా నేనున్నా సాయినాథ్ శర్మ..

**కమలాపురం మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని వీరపనాయునిపల్లి మండలం మొయిల్ల చెరువు గ్రామంలో కొన్ని కారణాలవల్ల తల్లి తండ్రి మృతి చెంది ఏ ఆసరాలేని ఇద్దరు పిల్లల చదువు తానే  బరాయిస్తానని అన్ని విధాలుగా ఆదుకుంటానని సాయినాథ్ శర్మ శర్మ కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు, దీంతో ఆ గ్రామ ప్రజలు ఆయనకు కృతజ్ఞ తలు తెలిపారు. అలాగే అదే గ్రామానికి చెందిన అనారోగ్య సమస్యలతో చికిత్స పొంది స్వగ్రహానికి చేరుకున్న వారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి డాక్టర్ కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ గురు వారం పరామర్శించారు. వారి ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. తన వం తుగా ఆర్థిక సహాయాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సాయి నాథ్ శర్మ మాట్లాడుతూ అధైర్య పడవద్దని తానున్నానని ఆయన వారికి భరోసాకల్పించారు.త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు..



అనారోగ్య సమస్యతో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శ